




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 13 జనవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 282 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## లోయలో పడ్డ బస్సు.. ఐదుగురు మృతి



# విద్యార్థి రాజకీయాలు చారిత్రక అవసరం

### సైద్ధాంతిక భావజాలం లేనందునే ఫిరాయింపులు
### యూనివర్సిటీలకు పూర్వ వైభవం తీసుకొస్తున్నాం
### ఎవరు సలహాలిచ్చినా స్వీకరించేందుకు సిద్ధం
### విద్యాసాగర్‌రావు సహకారం రాష్ట్రానికి అవసరం
### కేంద్ర మంత్రులు సహకరించాలి: సీఎం రేవంత్
### హైడ్రా.. అభినందనీయం: విద్యాసాగర్‌రావు
### విద్యాసాగర్‌రావు స్వీయచరిత్ర 'ఉనిక' ఆవిష్కరణ



**హైదరాబాద్, జనవరి 12 (అక్షరం న్యూస్):** విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘాల రాజకీయాలు చారిత్రక అవసరమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో సైద్ధాంతిక భావజాలం ఉన్నవారు లేకపోవడం వల్లే పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థి రాజకీయాల్లో సిద్ధాంతపరంగా రాణించిన వారుంటే.. ప్రజాప్రతినిధులుగా అధికారంలో ఉన్నా, లేకపోయినా.. నమ్మిన సిద్ధాంతం కోసం దశాబ్దాలపాటు జీవితాలను త్యాగం చేస్తారని తెలిపారు. ప్రజా సమస్యలపై విద్యార్థి సంఘాలు పోరాటాలు చేయడం వల్లనే చైతన్యం వస్తుందని, ఆయా సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల పోరాటం కంటే.. ఓయూ, కేయూ విద్యార్థులు ముం దుండి ఉద్యమించడం వల్లనే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని అన్నారు. అలాంటి విద్యార్థి రాజకీయాలను తెలంగాణలో పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని పార్టీలూ విద్యార్థి రాజకీయాలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

%ూదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి

ఆదివారం తాజ్‌కృష్ణాలో జరిగిన ఓ కార్యక్రమంలో మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్.విద్యాసాగర్‌రావు స్వీయచరిత్ర 'ఉనిక' పుస్తకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ఒకప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి రాజకీయాల్లో ఓవైపు జార్జిరెడ్డి,






# అగ్ర రాజ్యం.. అసాధ్యం కాదు

### మన యువత సామర్థ్యాలతో కచ్చితంగా ఎదుగుతాం: ప్రధాని

న్యూఢిల్లీ, జనవరి 12: భారతీయ యువత శక్తిసామర్థ్యాలతో కచ్చితంగా భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఆవిర్భవిస్తుందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. మనదేశం అగ్రరాజ్యంగా అభివృద్ధి చెందడం కష్టమని కొందరు అంటుంటారని.. కానీ అసాధ్యమైతే కాదని తేల్చిచెప్పారు. 'వికసిత్ భారత్' స్ఫూర్తితో ప్రతి అడుగు, విధానం, నిర్ణయం తీసుకుంటే.. భారత్‌ను ఎవరూ ఆపలేరని తెలిపారు. స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకుని ఆదివారమిక్కడ నిర్వహించిన జాతీయ యువజనోత్సవంలో.. దేశం నలుమూలల నుంచీ వచ్చిన 'వికసిత్ భారత్ యువ నేతల చర్చ'ను ఆయన ప్రారంభించారు. ఏ దేశమైనా ముందుకు సాగడానికి భారీ లక్ష్యాలు పెట్టుకోవాలని, భారత్ ఇప్పుడదే చేస్తోందని ఈ సందర్భంగా అన్నారు. వివిధ రంగాల్లో నిర్దేశించుకున్న లక్ష్యాలను గడువు కంటే ముందే చేరుకుంటున్నామని చెప్పారు. "1930ల్లో దారుణ ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడి అమెరికా అగ్రరాజ్యంగా మారింది. కనీస మౌలిక వసతులు కూడా లేని వెనుకబడిన దేశంగా ఉన్న సింగపూర్ ప్రఖ్యాత ఆర్థిక శక్తిగా ఆవిర్భవించింది. భారీ లక్ష్యాలను నిర్దేశించుకుని చిత్తశుద్ధితో వాటిని నెరవేర్చుకునేందుకు కృషిచేయాలని ఈ రెండు ఉదాహరణలు నొక్కిచెబుతున్నాయి. బహిరంగ మలవిసర్జన దేశంగా మారాం. కొవిడ్ వ్యాక్సిన్లు ఉత్పత్తి చేశాం. ప్రజలందరికీ అందించాం.



# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. ఐదుగురు నక్సల్స్ మృతి



# నేటి నుంచే మహా కుంభమేళా!

### 45 రోజుల పాటు నిర్వహణ.. కోట్లాదిగా రానున్న భక్తులు
### విస్తృత ఏర్పాట్లు చేసిన యూపీ.. ఏఐ సాంకేతికతతో దిశా నిర్దేశం

ప్రయాగ్‌రాజ్, జనవరి 12: మహా కుంభమేళా సోమవారం నుంచి ప్రారంభంకానుంది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తు న్న ఈ మహాకుంభ మేళా మొత్తం 45 రోజుల పాటు సాగనుంది. పుష్య పౌర్ణమి ని పురస్కరించుకుని సోమవారం తొలిపుణ్యస్నానంతో ఈ మహా క్రతువుకు యూపీ సర్కారు శ్రీకారం చుట్టనుంది. గంగ, యమున, సరస్వతి నదుల సంగమ ప్రాంతంలో నిర్వహించే మహా కుంభమేళాకు దేశ, విదేశాల నుంచి దాదాపు 35 కోట్ల మంది ప్రజలు హాజరవుతారని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ మేరకు కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేసింది. మహాకుంభమేళా సోమవారం లాంఛనంగా ప్రారంభం కానుండగా.. దీనికి రెండు రోజుల ముందు అంటే శనివారమే 25 లక్షల మంది ప్రజలు పవిత్ర స్నానా లు ఆచరించారని అధికారులు తెలిపారు. ఇక, మహాకుంభమేళా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో తరచుగా పరిశీలించిన సీఎం యోగి ఆదిత్యనాథ్.. దీనిని భారత దేశ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా అభివర్ణించారు. ఆధునికతకు, స్వచ్ఛతకు, భద్రతకు అతి పెద్ద ఉదాహరణగా నిలుస్తుందన్నారు. "ఇది కేవలం ఓ మతానికి సంబంధించిన కార్యక్రమం కాదు. సామాజిక, ఆధ్యాత్మిక ఐక్యతకు ప్రతీక" అని సీఎం ఉద్ఘాటించారు. ఇక, ప్రభుత్వ భవనాలు సహా మహా కుంభమేళా జరిగే చోట భారీ ఎత్తున హిందూ ధర్మాన్ని కళ్లకు కట్టినట్టు చూపించే కుడ్య, తైలవర్ణ చిత్రాలను రూపొందించారు. పూర్ణ కుంభ, శంఖు ఆకృతులు భక్తులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. ఎక్కడికక్కడ సమూహ నిర్వహణ విధానాలను అవలంభిస్తున్నారు. ఆదివారం(జనవరి 12) స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని(జాతీయ యువజన దినోత్సవం) ప్రయాగ్‌రాజ్‌లో 'యువ మహాకుంభ్'ను నిర్వహించారు.



# అగ్ర రాజ్యం.. అసాధ్యం కాదు

వచ్చే దశాబ్దంలో ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వాలని ఆశిస్తున్నాం. ఈ దిశగా పూర్తి అంకితభావంతో పనిచేస్తున్నాం. వచ్చే దశాబ్దంలో మన ఎకానమీ రూ.10 లక్షల కోట్లకు చేరుతుంది. 2047 వరకు ఈ పాతికేళ్లూ మన దేశానికి స్వర్ణయుగం (అమృతకాలం). మన యువత వికసిత్ భారత్ కల నెరవేరుస్తారని నాకు సంపూర్ణ విశ్వాసం ఉంది' అని మోదీ తెలిపారు. యువతరంపై స్వామి వివేకానందకు చాలా నమ్మకం ఉండేదని.. అన్ని సమస్యలకూ వారే పరిష్కారాలు కనుక్కుంటారని చెప్పేవారని చెప్పారు. తనకు కూడా వారిపై నమ్మకం ఉందని అన్నారు. వివేకానందుడికి నివాళు లర్పించారు.

రిపబ్లిక్ డే ముఖ్య అతిథిగా సుబియాంతో

ఈ నెల 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవాలకు ముఖ్య అతిథిగా ఇండొనేషియా అధ్యక్షుడు ప్రభోవో సుబియాంతో హాజరుకానున్నారు. భారత్ నుంచి ఇండొనేషియా బ్రహ్మోస్ క్షిపణులు కొనుగోలు చేయనుందనే కథనాల నడుమ సుబియాంతో పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఒప్పందం విలువ 450 మిలియన్ డాలర్లుగా ఉండే అవకాశం ఉందని రక్షణశాఖ వర్గాల ద్వారా తెలిసింది. భారత పర్యటన ముగిసిన వెంటనే సుబియాంతో పాకిస్థాన్ వెళ్లాలనుకున్నారని, అయితే భారత్ అభ్యంతరం తెలపడంతో తన నిర్ణయాన్ని మార్చుకున్నారని సమాచారం. కాగా, అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి భారత్ తరఫున విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరుకానున్నారు.

# విద్యార్థి రాజకీయాలు చారిత్రక అవసరం

మరోవైపు సాగర్‌జీ (విద్యాసాగర్‌రావు) వంటివారు నమ్మిన సిద్ధాంతం కోసం గట్టిగా నిలబడ్డారని తెలిపారు. విద్యార్థి దశలో సిద్ధాంతపరమైన భావజాలం ఉన్నవారు తక్కువగా ఉండడం, విద్యార్థి రాజకీయాల్లో చైతన్యం కోల్పోవడం వల్లనే ప్రజాప్రతినిధులు కావాలనుకుంటున్న వారు ఏ పార్టీ అయినా ఫరవాలేదని, తమకు పదవి ఉంటే చాలునని అనుకుంటున్న పరిస్థితులు నెలకొన్నాయని రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. 'పార్టీ ఫిరాయింపులపై నేను మాట్లాడితే బాగోదేమో' అంటూ నే.. తనదైన శైలిలో పై వ్యాఖ్యలు చేశారు.

మూడో తరం కనిపించడంలేదు..

విద్యార్థి రాజకీయాల్లో మొదటి తరంలో బూర్గుల రామకృష్ణారావు, పీవీ నర్సింహారావు, మర్రి చెన్నారెడ్డి, రెండో తరంలో జైపాల్‌రెడ్డి, విద్యాసాగర్‌రావు, దత్తాత్రేయ వంటివారు రాణిస్తే.. మూడో తరంలో ఎవరూ కనిపించడం లేదని సీఎం రేవంత్ అన్నారు. యూనివర్సిటీలు ఉనికి కోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయని, వాటికి పూర్వవైభవం కల్పించేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపా రు. మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలకు ఉమ్మడి గవర్నర్‌గా బాధ్యతలను సమర్థంగా నిర్వహించిన విద్యాసాగర్‌రావు.. తెలంగాణ గౌరవాన్ని నిలబెట్టారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ఐదు దశాబ్దాలపాటు ప్రజా జీవితంలో ఎలాంటి ఆరోపణలు ఎదుర్కొనకపోవడం విద్యాసాగర్‌రావు గొప్పతనమని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరు సలహాలిచ్చినా తీసుకోవడానికి తనకు ఎలాంటి భేషజాలు లేవని, ముఖ్యంగా సాగర్‌జీ వంటి అనుభవజ్ఞుల సహకారం ఎంతో అవసరమని అన్నారు. తెలంగాణ అభివృద్ధి విషయంలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్‌తోపాటు బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్‌కుమార్ వంటివారు సహకరించాలని కోరారు. జల్లికట్టు సమస్య వస్తే.. తమిళనాడులో అన్ని పార్టీలూ కేంద్రంతో పోరాటం చేసి సాధించుకున్నాయని, తెలంగాణ అభివృద్ధి విషయంలో కూడా అన్ని పార్టీలు ఒక్కటి కావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సీహెచ్.విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేయడం, మూసీ పునరుజ్జీవం కోసం చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ప్రపంచదేశాల్లోని ముఖ్యనగరాలకు దీటుగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడం ప్రశంసనీయమని పేర్కొన్నా రు.

ఉన్నత పదవులకు వన్నె తెచ్చిన విద్యాసాగర్‌రావు: దత్తాత్రేయ

విద్యాసాగర్‌రావు అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా పోటీ చేసినప్పుడు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయనకు తానే బీ ఫాం ఇచ్చానని అన్నారు. ఎన్నో ఉన్నత పదవులకు ఆయన వన్నె తెచ్చారని ప్రశంసించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరుకావడం మంచి పరిణామమన్నారు. ఒడిసా గవర్నర్ హరిబాబు మాట్లాడుతూ.. గోదావరి, కృష్ణా జలాల సద్వినియోగం కోసం విద్యాసాగర్‌రావు విశేష కృషి చేశారన్నారు. రాష్ట్ర మంత్రి డి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. నమ్మిన సిద్ధాంతం కోసం విద్యాసాగర్‌రావు రాజీ పడకుండా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, బీజేపీ ఎంపీలు కె.లక్ష్మణ్, డీకే అరుణ, కేంద్ర మాజీ మంత్రి టి.సుబ్బిరామిరెడ్డి, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

స్వామి వివేకానందకు సీఎం నివాళి

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం తన నివాసంలో నివాళి అర్పించారు.

ఆన్‌లైన్‌లో ఉద్యోగుల సమస్యల పరిష్కారం: సీతక్క
%ూదీచీ ,ూబఎశ్రీఅంష్ట్ర ఇఝవ – జీఘఅ 13 , 2025 ఎ 05:08 ూవీ

%పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు చెందిన ఉద్యోగుల సర్వీస్ అంశాలు, ఇతర సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఆన్‌లైన్‌లో ఉద్యోగుల సమస్యల పరిష్కారం: సీతక్క

హైదరాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు చెందిన ఉద్యోగుల సర్వీస్ అంశాలు, ఇతర సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యోగులు సచివాలయం చుట్టూ తిరగకుండా ఆన్‌లైన్ విధానంలో వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆ శాఖల మంత్రి ధనసరి అనసూయసీతక్క ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24న చేపట్టే ఆన్‌లైన్ మీటింగ్‌లో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుతోపాటు తాను కూడా పాల్గొననున్నట్లు ఆమె వెల్లడించారు.

## లోయలో పడ్డ బస్సు.. ఐదుగురు మృతి

ఉత్తరాఖండ్‌లో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. పౌరీ జిల్లాలోని దహాల్చోరి ప్రాంతంలో బస్సు అదుపు తప్పి 100 మీటర్ల లోతైన లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా, 18 మంది తీవ్రంగా గాయపడ్డారు.

ప్రమాదంపై సమాచారం అందుకున్న రెస్క్యూ టీం ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. గాయపడిన 18 మందిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 22 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

సీఎం పుష్కర్ సింగ్ దిగ్భ్రాంతి

ఈ ప్రమాదంపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఏడాదిలో రైతు సంక్షేమానికి 40వేల కోట్లు

ఎమ్మెల్యేలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. ఈనెల 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డుల మంజూరు లాంటి పథకాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అధికారులు సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ రెవెన్యూ గ్రామాల వారీగా రికార్డులు పరిశీలించాలని సూచించారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఉన్న రైతులందరికీ రైతు భరోసా ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. ఐదుగురు నక్సల్స్ మృతి

చర్ల, జనవరి 12 : ఛత్తీసగఢ్‌లోని బీజాపూర్‌లో మరోమారు తుపాకీ గర్జించింది. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో ఆదివారం ఉదయం పోలీసులు-మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఐదుగురు నక్సల్స్ మృతిచెందారు. వీరిలో ఇద్దరు మహిళలున్నాయి. శనివారం నేషనల్ పార్క్ సమీపంలో మావోయిస్టులు సమావేశమైనట్లు భద్రతాబలగాలకు ఉప్పందింది. దీంతో.. డీఆర్‌జీ, బస్తర్ ఫైటర్స్, కోబ్రా బలగాలు కూంబింగ్ ప్రారంభించాయి. ఆదివారం ఉదయం మావోయిస్టులు తారసపడడంతో ఇరువర్గాల మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. ఈ కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. వీరిలో ఇద్దరు మహిళలున్నారు. మృతులను ఇంకా గుర్తించాల్సి ఉందని చెప్పారు. కాగా.. ఆదివారం నారాయణ్‌పూర్ జిల్లా గుమ్‌చూర్ కొండల్లో మావోయిస్టులకు చెందిన భారీ డంప్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 15 బాణం బాంబులు, వైర్లు, ప్రెషర్‌కుక్కర్లు, రేడియోలు, ఉన్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు సుక్మా జిల్లా తిమ్మాపురంలో ఐఈడీ పేలి 11 ఏళ్ల బాలికకు తీవ్ర గాయాలయ్యాయి.

# జైల్లో ఉండి రచనలు రాశా.. విద్యాసాగర్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు




హైదరాబాద్: తాను రచయితను కాదు... తనకు రచనలు రావు అని మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు తెలిపారు. తాను సంవత్సరం పాటు జైల్లో ఉండి రచనలు రాశానని గుర్తుచేసుకున్నారు. తాను గవర్నర్‌గా ఉన్నప్పుడు ఉనికి పుస్తకం రాశానని తెలిపారు. విద్యాసాగర్ రావు రాసిన ఉనిక పుస్తకావిష్కరణ సభ హైదరాబాద్‌లో ఇవాళ(ఆదివారం) జరిగింది. ఈ సభలో చెన్నామనేని విద్యాసాగర్ రావు పాల్గొని మాట్లాడారు. ఇప్పుడు గవర్నర్‌గా తన అనుభవాలతో ఉనిక అనే పేరుతో పుస్తకం వచ్చిందని అన్నారు. ఆర్.ఎస్.ఎస్ నుంచి గవర్నర్ వరకు తన అనుభవాలతో పుస్తకం ఉందని వివరించారు. ఈ వేదికపై మూడు రంగులు కనపడుతున్నాయని.. దీనికి కారణం సీఎం రేవంత్ రెడ్డి అని తెలిపారు. తాను గవర్నర్‌గా ఉన్నప్పుడు ముగ్గురు ముఖ్యమంత్రులు తనకోసం వేచి చూశారని గుర్తుచేశారు.
తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని నేను రిసీవ్ చేసుకున్నానని చెప్పారు. శ్రీపాదరావు తనకు అత్యంత సన్నిహితులు అని చెప్పారు. మర్రి చెన్నారెడ్డి డైనమిక్ లీడర్ అన్నారు. తాను మర్రి చెన్నారెడ్డిని పని అడిగితే వెంటనే చేసేవారని చెప్పారు. తాను బీజేపీలో ఉన్నా ఎల్లంపల్లి ప్రాజెక్టుకు శ్రీపాదరావు పేరు పెట్టాలని కోరానని అన్నారు. ఎప్పటికైనా ప్రధాని అవుతావని వాజ్ పాయ్‌ను నెహ్రూ అన్నారని గుర్తుచేశారు. పాలకపక్షం,ప్రతిపక్షం ఎప్పుడు ఒక్కటిగా ఉండాలని చెప్పారు. ట్యాంక్ బండ్‌పై ఎన్టీఆర్ బుద్ధుడి విగ్రహం పెట్టారని అన్నారు. వాజ్‌పాయ్‌ను పీవీ నరసింహారావు ఐక్యరాజ్యసమితి సమావేశాలకు పంపారని అన్నారు. 27 శాతం ఉన్న భారత జీడీపీని బ్రిటీష్ వారు దోచుకున్నారని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ బ్రిటన్‌లో చెప్పారన్నారు. యంగ్ ఇండియా స్కిల్ డెవలప్మెంట్ స్కూల్స్ దేశ వ్యాప్తంగా పెట్టినా ఎక్కడా అమలు కాలేదని చెప్పారు. రేవంత్ రెడ్డి ఆలోచన బాగుందని ప్రశంసించారు. హైడ్రా మంచిదే...మూసీ పునరుజ్జీవనం హైదరాబాద్‌కు మంచి చేస్తుందని అన్నారు. కోనేరు రంగారావు రిపోర్టును అమలు చేయాలని అన్నారు. ఆదివాసీ భూములు వారికి చెందే విధంగా చేస్తే మీ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని చెన్నామనేని విద్యాసాగర్ రావు పేర్కొన్నారు.



విద్యాసాగర్ రావు ఆదర్శంగా నిలిచారు: సీఎం రేవంత్‌రెడ్డి

%తెలంగాణ సమాజానికి ఆదర్శ రాజకీయ నాయకుడిగా విద్యాసాగర్ రావు నిలిచారని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. విద్యాసాగర్ రావు మా అందరికి సాగర్ జీగా ఉంటారని చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి రాజకీయం నుంచి ఉమ్మడి ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా,కేంద్ర మంత్రిగా పని చేశారని తెలిపారు. మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలకు గవర్నర్‌గా విద్యాసాగర్ రావు పని చేశ్శారన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విద్యాసాగర్ రావు సమర్ధతను గుర్తించి అవకాశం ఇచ్చారని చెప్పారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నా విద్యాసాగర్ రావుపై ఎలాంటి ఆరోపణలు లేవు అని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో సిద్ధాంత పరంగా నాడు రాజకీయాలు చేశారని చెప్పారు. రాష్ట్రంలో రెండవ తరంలో జైపాల్ రెడ్డి, విద్యా సాగర్ రావు,దత్తాత్రేయ ఉన్నారని తెలిపారు. మూడో తరంలో చెప్పుకోతగ్గ నేతలు లేరన్నారు. గోదావరి జలాల కోసం విద్యాసాగర్ రావు పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. గోదావరి జలాలు తెలంగాణకు వినియోగించుకోవాలంటే విద్యాసాగర్ రావు అనుభవం అవసరమని తెలిపారు. మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవీస్ ఉన్నారు.. తుమ్మిడి హెట్టి వద్ద భూసేకరణ కోసం విద్యాసాగర్ రావు అవసరం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

విద్యా సాగర్ రావు కమిట్మెంట్‌తో పని చేశారు: గవర్నర్ బండారు దత్తాత్రేయ



%ఎలాంటి అమరికలు లేకుండా సీఎం రేవంత్ రెడ్డి విద్యాసాగర్ రావు పుస్తక ఆవిష్కరణకు రావడం మంచి పరిణామమని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. విద్యాసాగర్ రావు కుటుంబంలో ఎక్కువమంది వామపక్ష భావాలతో ఉన్నవారేనని అన్నారు. పేదల పట్ల, దళితుల పట్ల విద్యా సాగర్ రావు కమిట్మెంట్‌తో పని చేశారని కొనియాడారు. తాను సంఘటనా మంత్రిగా కరీంనగర్ వెళ్తే విద్యాసాగర్ రావు కారులో తీసుకువెళ్లారని గుర్తుచేసుకున్నారు. విద్యా సాగర్ రావు, తనకు ఎప్పుడు భేదాభిప్రాయాలు రాలేదన్నారు. 1999 నుంచి బీజేపీ దశ మారిందని చెప్పారు. గోదావరి జలాలు తెలంగాణకు రావాలని విద్యా సాగర్ రావు పరితపించారని అన్నారు.జల్, జంగల్, జమీన్ అనే కార్యక్రమాన్ని విద్యా సాగర్ రావు చేపట్టారని గుర్తుచేసుకున్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ సామాన్య కార్యకర్త...ఆవేశ పరుడే కానీ చాలా తెలివైన వారని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.

ప్రస్తుతం వ్యక్తిగత రాజకీయాలు నడుస్తున్నాయి: మంత్రి శ్రీధర్ బాబు

ప్రస్తుత రాజకీయాల్లో వ్యక్తిగత రాజకీయాలు నడుస్తున్నాయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సిద్ధాంతాలు వేరైనా తాము వ్యక్తిగత రాజకీయాలు చేయమని స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా నుంచి



పీవీ నరసింహారావు ప్రధాన మంత్రిగా పని చేశారని గుర్తుచేశారు. విద్యాసాగర్ రావు కేంద్రమంత్రిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు పేరు తీసుకువచ్చారని అన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణం కోసం విద్యాసాగర్ రావు పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. రాంగిరి ఖిల్లాకు తాను అడగ్గానే రూ.10 లక్షలు ఇచ్చారని చెప్పారు. మా నాన్న శ్రీపాదరావుకు.. విద్యాసాగర్ రావు అత్యంత సన్నిహితులని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ వాదిగా ఉద్యమంలో విద్యాసాగర్ రావు తనవంతు పాత్ర పోషించారని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఒక్కరో ఇద్దరో ముగ్గురితోనో రాలేదని... విద్యాసాగర్ రావు లాంటి చాలా మంది నేతల కృషి చేస్తేనే రాష్ట్రం వచ్చిందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు

%కాగా.. ఈ వేదికపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉండగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినం అంటే సీహెచ్ విద్యాసాగరరావు గుర్తుకువస్తారని బండి సంజయ్ అన్నారు.

సభలో ఆసక్తికరణ సన్నివేశం

%ఉనిక పుస్తకావిష్కరణ సభలో ఆసక్తికరణ సన్నివేశం చోటుచేసుకుంది. ఉనికి తెలుసు కానీ ఉనిక తెలియదని ఒడిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు అన్నారు. కొత్త పదాన్ని సృష్టించి సభలో హరిబాబు నవ్వులు పూయించారని విద్య సాగర్ రావు అన్నారు. వేదిక మీద ఉన్నవారంతా ఏదో సమయంలో ఎంపీలే అని హరిబాబు అన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మినహా మిగతా వారంతా ఎంపీలుగా చేశారు కాబట్టి శ్రీధర్ బాబు కూడా ఎప్పుడో ఒకప్పుడు పార్లమెంట్‌కు వెళ్తే బాగుంటుందని హరిబాబు చెప్పారు. హరిబాబు వ్యాఖ్యలకు సీఎం రేవంత్‌రెడ్డి , కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందించారు. పార్లమెంట్‌కి పోటీ చేస్తావా అంటూ నవ్వుతూ శ్రీదర్‌బాబును ముఖ్యమంత్రి రేవంత్, బండి సంజయ్‌లు అడిగారు.



## సంకాపూరంలో వాలీబాల్ పోటీలు

-గ్రామీణ క్రీడాకారులు బాగా శిక్షణ పొంది జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు
-అయిజ సింగల్ విండో మాజీ ఛైర్మన్ సంకాపూర్ రాముడు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి12/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోగ్రామీణ యువతను ప్రోత్సహించేందుకు పండుగలు, ఉత్సవాల సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు అయిజ సింగల్ విండో మాజీ ఛైర్మన్ సంకాపూర్ రాముడు పేర్కొన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆయన స్వగ్రామం సంకాపూర్లో వాలీబాల్ పోటీలు ప్రారంభించారు. గ్రామీణ క్రీడాకారులు బాగా శిక్షణ పొంది జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. గ్రామ యువత, క్రీడాకారులు పాల్గొన్నారు.

## యువతకు మార్గదర్శి స్వామి వివేకానంద



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి12/అక్షరం న్యూస్:**
మండల పరిధిలో అయిజ పట్టణంలో శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో స్వామి వివేకానంద యూత్ అధ్యక్షుడు మాల మల్లికార్జునఆధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా అయిజ క్రికెట్ అసోసియేషన్ సంయుక్తంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సింగల్విండో అధ్యక్షుడు సంకాపురం రాముడు మరియు మాజీ జెడ్పిటిసి సభ్యులు పుష్ప నరసింహా రెడ్డి కొట్టం కళాశాల ప్రిన్సిపల్ సిద్ధార్థ మరియు ఆర్గనైజర్ నవదీప్ ఘనంగా జయంతి వేడుకలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ స్వామి వివేకానంద భారత దేశ దిశనిర్దేశం చేసిన మహానుభావుడు,యువతకు ఆదర్శప్రాయుడు,ప్రపంచ దేశాలలో ఆయన పర్యటన చేసి ఆధ్యాత్మిక సంస్కృతిక ,సాంప్రదాయ, సంఘ కార్యక్రమాలను ప్రపంచానికి పరిచయం చేసిన ఆధ్యాత్మిక గురువు స్వామి వివేకానంద అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దిల్ రాజ్,భీమన్న,ప్రశాంత్,రంజితు,చందు, వై శివ, హరీష్,నవీన్,తిరుమల్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## 12 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టివేత

### -ఎస్సై విజయ భాస్కర్



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి12/అక్షరం న్యూస్:-**
అయిజ మండల పరిధిలో వెంకటాపురం లో శనివారం రాత్రి 12 క్వింటాల్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎసై విజయ భాస్కర్ తెలిపారు. వెంకటాపూర్ స్టేజ్‌లోని ఒక షెడ్‌లో వెంకటాపూర్‌కు చెందిన 28 ఏళ్ల రాజగోపాల్ అనే వ్యక్తి నుండి 31 బస్తాల్లో 12 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## పెద్దపల్లి ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 12 అక్షరం న్యూస్**
పెద్దపల్లి పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ లో ఆదివారం రోజున పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో మరియు ముందస్తు సంకాంత్రి వేడుకలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, స్థానిక నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని బోగి మంటలను వెలిగించి ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళా సోదరీమణులకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ముందస్తుగా బోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాల సభ్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ గౌడ్, పట్టణ కౌన్సిలర్లు, సింగల్ విండో చైర్మన్లు, మహిళలు, పట్టణ యువతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ రిజియన్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు

**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 12 అక్షరం న్యూస్**
పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామంలోని రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఎంతో మంది ప్రజలకు సేవలందిస్తున్న లయన్స్ క్లబ్ వారు నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ రిజియన్ సమావేశంలో ముఖ్య అతిథిగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు.
ముందుగా ఎమ్మెల్యే విజయరమణ రావు జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉన్నత సభ్యులు, కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## మహారాజుల అధ్యక్షులుగా ఇంజమును శ్రీనివాస్





సూర్యాపేట/నేరేడుచర్ల/ జనవరి 12 (అక్షరం న్యూస్): నేరేడుచర్ల మండల కేంద్రంలోని శివాజీ నగర్ లో మాదిగ మహారాజుల అధ్యక్షులుగా ఇంజమూరి శ్రీనివాసులు తండ్రి వెంకటయ్యను ఆదివారం ఏకగ్రీవంగా పెద్ద మాదిగ వారసత్వ వతన్ ప్రకారం బర్రె కుటుంబానికి చెందిన శ్రీనివాసును ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దలు కొత్తవారికి అవకాశం కల్పించి అధ్యక్షులుగా నిర్వహించవలసినటువంటి కాలంలో నిర్వహించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య ఎల్లయ్య మట్టయ్య నరసింహ దావీదు చంద్రయ్యా. గ్రామ పెద్దలు అందరు పాల్గొన్నారు

## బిజెపి నేరేడుచర్ల మండల పార్టీ అధ్యక్షుడిగా గొడ్డేటి పవన్ కుమార్ యాదవ్...



**సూర్యాపేట/ నేరేడుచర్ల/ జనవరి 12 (అక్షరం న్యూస్):**
నేరేడుచర్ల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా గొడ్డేటి పవన్ కుమార్ యాదవ్ ఎన్నికయ్యారు ఇప్పటి వరకు మండల కోశాధికారిగా పదవి బాధ్యతలు నిర్వహించారు భారతీయ జనతా పార్టీ స్టేట్ డిసిప్లినరీ కమిటీ సభ్యులు నాగురావ్ నామాజీ ఆధ్వర్యంలో ఎంపిక చేసినట్లు నూతనంగా ఎన్నికైన గొడ్డేటి పవన్ కుమార్ యాదవ్ తెలిపారు నాపై ఉంచిన ఈ బాధ్యతను శక్తి వంచన లేకుండా కృషి చేసి పార్టీ బలోపేతానికి పాటుపడతానని ఆయన తెలిపారు నా ఈ ఎన్నికకు సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు బొబ్బ భాగ రెడ్డి, మాజీ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, బిజెపి స్టేట్ నాయకురాలు చల్లా శ్రీలత రెడ్డి, కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నా వెన్నంటే ఉండి నను ప్రోత్సహిస్తున్న మాజీ మండల అధ్యక్షులు, నూతనంగా జిల్లా కార్యవర్గ సభ్యులు గా ఎన్నికైన పార్థనబోయిన విజయ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## యాదవ విద్యావంతుల వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం



సూర్యాపేట జనవరి 12 అక్షరం న్యూస్ సూర్యాపేట జిల్లా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం జిల్లా అధ్యక్షులు జటంగి వీరస్వామి యాదవ్ ఆధ్వర్యంలో గొల్ల గట్టు లింగమంతుల స్వామి సన్నిధిలో ఆవిష్కరణ జరిగింది. ఇట్టి కారంక్రమానికి ముఖ్య అతిథులుగా యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ పాల్గొన్నారు. యాదవులు అందరూ ఐక్యంగా ఉండి లింగమంతుల స్వామివారి చైతన్యంతో తమ హక్కుల సాధించుకోవాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్యపేట లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు సుంకర బోయిన రాజు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి కంబాలపల్లి శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ముద్ద బిక్షపతి యాదవ్ మెంతబోయిన సైదులు యాదవ్ బోయిన భాస్కర్ యాదవ్ బుడిగ మల్లేష్ యాదవ్ మన్నె యాదగిరి యాదవ్ కొమ్ము శ్రీశైలం యాదవ్ పాలక లింగమంతుల యాదవ్ కంచు గట్ల శ్రీనివాస్ యాదవ్ మర్యాద సైదులు యాదవ్ పోలేబోయిన నరసయ్య యాదవ్ పుట్టపాక లింగరాజు యాదవ్ వీరబోయిన నాగ యాదవ్ పెరుగు నరేష్ యాదవ్ చీమల లింగయ్య యాదవ్ వీరబోయిన గురుస్వామి యాదవ్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ దాసరి వెంకన్న యాదవ్ మంద్ర ఎల్లయ్య యాదవ్ వెంకన్న యాదవ్ చలకాని చందు యాదవ్ జగంటి శ్రీనివాస్ యాదవ్ జగన్టి రాఘవ యాదవ్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి జెండా ఎగురుతుంది

### - తల్లోజు ఆచారి

కల్వకుర్తి ప్రతినిధి జనవరి 12
కల్వకుర్తి పట్టణ బిజెపి కార్యాలయంలో ఎన్నికైనటువంటి జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద కల్వకుర్తి మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్ పట్టణ అధ్యక్షులు
గన్నోజు బాబిదేవ్ లను మాజీ జాతీయ బిసి కమిషన్ నెంబర్ తల్లోజు ఆచారి ఘనంగా సన్మానించారుఈసందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ ఈరాష్ట్రంలో కాంగ్రెస్ పాలన మీద ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఓటు కూడా పడే అవకాశం లేదు కాబట్టి రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో ప్రతి వార్డులో ప్రతి ఊరిలో బిజెపి జెండా ఎగురుతుందని రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో
రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్, ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి పాలకూరల రవిగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేంద్ర శేఖర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ధన్నోజు నరేష్ చారి, గుండూరు సర్పంచ్ కిష్టారెడ్డి, గుర్రాల రాంభూపాల్ రెడ్డి, బండెల రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి,కిరణ్ రెడ్డి, శివకుమార్, మండల పట్టణ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల ఆయుధం “అక్షరం” దినపత్రిక మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

## అక్షరం దినపత్రిక 2025 క్యాలెండర్ ఆవిష్కరణ ఆవిష్కరణ





**సూర్యాపేట/జనవరి 12 (అక్షరం న్యూస్)**
అక్షరం దినపత్రిక రూపొందించిన 2025 సంవత్సరం క్యాలెండర్ ను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదివారం నేరేడుచర్లలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అక్షరం ప్రజా సమస్యలపై ఆయుధంలా సంధిస్తూ అక్షరం దినపత్రిక ప్రజలలో చెరగని ముద్ర వేసుకుందని పెద్దపల్లి పేర్కొన్నారు. తరచూ సరికొత్త వార్త కథనాలతో ప్రజా సమస్యలను ప్రతిబింబించడంలో అక్షరం దినపత్రిక ముందుంటుందన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై వార్త కథనాలు అందిస్తున్న అక్షరం దినపత్రిక ప్రజల గొంతుకగా మారి తన వంతు పాత్ర సమర్థవంతంగా నిర్వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజా చైతన్యం చేయడంలో అక్షరం దినపత్రిక ఎప్పుడు ముందుంటుంది అన్నారు. నిజాయితీ నిబద్ధతతో పనిచేసే అధికారులు ప్రజాప్రతిద్యుల పై ప్రత్యేక కథనాలు అందిస్తూ ప్రోత్సాహకంగా నిలుస్తుందని ప్రశంసించారు.





# కాంగ్రెస్ హయంలో సంక్షేమం అనేది నిరంతర ప్రక్రియ...

మొదటి విడతలో లబ్ధి చేకూరని వారికి తరువాత విడతల్లో లబ్ధి..
అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యం..
ఈ నెల 26నుంచి ప్రతిష్టాత్మకంగా మరో నాలుగు హామీలు అమలు..
అర్హత ఉండి ప్రజాపాలన యాప్ లో నమోదు కానీ దరఖాస్తులు మ్యానువల్ గా నమోదు..
తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
నాలుగు సంక్షేమాల అమలులో అవలంభించాల్సిన విధివిధానాల పై హన్మకొండ ఐడీవోసీలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారులతో సమావేశం..
హాజరైన మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఇతర ప్రజా ప్రతినిధులు..





**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12 (అక్షరంన్యూస్)**
హన్మకొండ : కాంగ్రెస్ హయంలో సంక్షేమం అనేది నిరంతర ప్రక్రియ అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అనివార్య కారణాలరీత్యా మొదటి విడతలో అర్హత ఉండి లబ్ధి చేకూరని వాళ్లకు తరువాత విడతల్లో లబ్ధి చేకూరుతుందనే భరోసా అధికారులు ఇవ్వాలన్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ మొదలు కానున్న నేపథ్యంలో హన్మకొండలోని ఐడీవోసీలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉన్నతాధికారులు, మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఎంపీ పోరిక బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర కార్పొరేషన్ల చైర్మన్లతో పథకాల అమలులో అవలంభించాల్సిన విధి విధానాల పై ముందస్తు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్ చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల కలెక్టర్లు , అసిస్టెంట్ కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులు పథకాల అమలు నేపథ్యంలో అర్హుల ఎంపిక ప్రక్రియలో అవలంభిస్తున్న విధి విధానాలను తొలుత వివరించారు. ఇందులో భాగంగా పలువురు అధికారుల, ప్రజాప్రతినిధుల సందేహాలను మంత్రి పొంగులేటి నివృత్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... పేదోడి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తి అయిందని పేర్కొన్నారు. గడిచిన సంవత్సర కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసామని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మరికొన్ని సంక్షేమ పథకాలను పేద ప్రజల దరి చేర్చాలనే సదుద్దేశంతో 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పైన పేర్కొన్న నాలుగు సంక్షేమాలను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసుకోబోతున్నామని అన్నారు. అర్హత ఉండి రేషన్ కార్డుకు కానీ, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియకు కానీ ఏదైనా కారణాల రీత్యా యాప్ లో నమోదు కాకపోతే వాటిని మ్యానువల్ గా నమోదు చేసుకుని తరువాత విడతల్లో వారికి లబ్ధి చేకూరుతుందనే భరోసా ముందుగానే ఇవ్వాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేకూరాలని సూచించారు. పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ ఉండాలన్నారు. ఆ దిశగా ప్రతి ఒక్క అధికారులు, సిబ్బంది కృషి చేయాలని పేర్కొన్నారు.

## బస్సు. రెండు లారీలు ఢీ .. ఈ ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లకు గాయాలయ్యాయి...

బస్సు ముందు వెనుక భాగం ధ్వంసం అయ్యాయి.
సురక్షితంగా బయట పడిన బస్సులో ప్రయాణికులు..



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 12 (అక్షరంన్యూస్)**
ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రం సమీపం లోని ఎన్ ఎస్పీ కాలువ సమీపంలో బస్సు. రెండు లారీలు ఢీ కొట్టాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లకు గాయాలయ్యాయి. బస్సు ముందు వెనుక భాగం ధ్వంసం అయ్యాయి. సురక్షితంగా బయట పడిన ప్రయాణికులు.. వివరాల్లోకెళ్తే.. ఖమ్మం జిల్లా కొనిజర్ల ఎన్ఎస్పీ కాల్వ సమీపంలో హైదరాబాద్ నుండి ఒరిస్సా కు వెళుతున్న బస్సును ఖమ్మం నుండి వైరా వెళుతున్న యాష్ లారీ బస్సును ఢీ కొట్టింది. వెనక భాగం మరొక లారీ వైజాగ్ నుండి హైదరాబాద్ వెళ్తున్న గూడ్స్ లారీని ఢీకొనడంతో ఇద్దరు లారీ డ్రైవర్లకు తీవ్ర గాయాలు కావడంతో ఖమ్మం హాస్పిటల్ తరలించారు. ఈ ప్రమాదంలో బస్సుముందు వెనుక భాగాలు ధ్వంసమయ్యాయి. బస్సులో 60 మంది ప్రయాణికులకు ఉన్నారు. పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. పెను ప్రమాదం తప్పిందని ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు. కొనిజర్ల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని లారీలలో ఇరుక్కుపోయిన డ్రైవర్లను బయటికి తీసి ఖమ్మం హాస్పటల్ కు తరలించారు.

## వైరా లో ఘనంగా ఎంపీ శ్రీమతి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు..



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 12 (అక్షరంన్యూస్)**
ఆల్ ఇండియా కాంగ్రెస్ నాయకురాలు వయనాడు ఎంపీ శ్రీమతి ప్రియాంక గాంధీ పుట్టినరోజు సందర్భంగా వైరా మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు గో%శీ%డేల రవికుమార్ ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ క్యాంప్ ఆఫీస్ నందు రాందాస్ నాయక్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర నాయకులు కట్ల రంగారావు జిల్లా నాయకులు మిట్టపల్లి నాగి కట్ల సంతోష్ మండల అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి టౌన్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు కొనిజర్ల అధ్యక్షులు సూరంపల్లి రామారావు వైరా మండల నాయకులు ధర్నా రాజశేఖర్ కల్వ సుజాత ఆర్యవైశ్య అభిమాన సంఘ నాయకులు గ్రంధి ప్రవీణ్ తాడికొండ రాము మిట్టపల్లి రాఘవరావు మిట్టపల్లి శ్రీనివాసరావు మైలవరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ ఫ్లెక్సీ చించివేత



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 12(అక్షరం న్యూస్):**
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని, కొత్తకొండ జాతర నేపథ్యంలో మండలంలోని ముల్కనూరులో ప్రధాన రహదారిపై స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ ని శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చించి వేశారు. ఈ ఘటనపై హన్మకొండ ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగుల చింటూ స్పందించి ఆదివారం మీడియాతో మాట్లాడారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. జరిగిన ఘటనపై స్థానిక ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## శుభకార్యాలకు హాజరైన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి..



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 12 (అక్షరంన్యూస్)**
ముదిగొండ: ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఆదివారం ముదిగొండ మండలం బాణాపురంలో ఓ శుభకార్యానికి హాజరయ్యారు. స్థానిక పార్టీ నాయకులు ఆవుల అప్పిరెడ్డి ముని మనవడి అన్నప్రాశన వేడుకకు మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, సుడిగాలి కిషన్ రావ్ తో కలిసి హాజరై దీవించారు. ఇదే గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు అలవాల రామకృష్ణ, అనూష దంపతుల కుమారుల పంచ కట్టు వేడుకకు హాజరై.. పిల్లలను దీవించారు. తనికెళ్ల కొనిజర్ల మండలం తనికెళ్లలో దూదేకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్. గాలిబ్ పాషా నూతన గృహప్రవేశ వేడుకకు హాజరయ్యారు. గాలిబ్ పాషా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అనంత రెడ్డి, నాయకులు స్ఫూర్తి ఓం రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ సెలక్షన్స్ పూర్తి



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 12(అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఆదివారం జిల్లా స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ సెలక్షన్స్ టోర్నమెంట్ భీమదేవరపల్లి జోన్ కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మాచర్ల కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రీడాకారుల ఎంపిక కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు తమ అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జిల్లా రాష్ట్రస్థాయిలో రాణించాలని అన్నారు. మాచర్ల కుమారస్వామి మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులకు హనుమకొండ క్యాంపులో కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు రామ్ రెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సారంగపాణి, అబ్దుల్ ఖాన్, ముల్కనూర్ ఏఎస్ఐ సంపత్, మండల కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ సునీల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్, వల్లెపు మహేందర్, శివ సారపు రవీందర్, పోలు రవీందర్, నాగరాజు శ్రీనివాసు, గాజుల వెంకన్న, మాచర్ల కరుణాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జనవరి 12:**
స్వామి వివేకానంద జయంతి వేడుకలను మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్ స్టేషన్ సమీపంలో స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా బిజెపి నాయ కులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు పు ప్పాల వేణుకుమార్ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత వివేకానంద అని అన్నారు, విద్యార్థులు, యువత స్వామి వివేకానందుని బోధనలు ఆదర్శంగా తీసుకొని అతని స్ఫూర్తితో తమ శక్తి సామర్థ్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కావటి ముత్యాలు, మంద వెంకటేషం యాదవ్, బోల్ల అఖిల్, చెవ్వ రాజు, ఉడుత రంజిత్, వల్లాల శ్రీ నివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఖిలాషాపురం హైస్కూల్లో ‘ అ’ పూర్వ’ సమ్మేళనం



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జనవరి 12 :**
మండలంలోని ఖిలాషాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనంను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగ్వా వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన స్నేహితులంతా ఒక్క చోటకు చేరి...చిన్న నాటి మధుర స్మృతులను నెమరువేసుకుంటూ సందడి చేశారు. పరస్పరం ఒకరినొకరు పలకరించుకొని యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నాటి గురువులను సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భారత రవిందర్. ఉపాధ్యాయులు, పూర్వ విద్యారులు తదితరులు పాల్గొన్నారు.

## కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే....



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 12 (అక్షరంన్యూస్)**
వైరా: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించనున్న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 పోస్టర్ ను వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఆదివారం వైరా క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ తో కలిసి విడుదల చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది విద్యావంతులు ఈ ఎంట్రన్స్ టెస్ట్ కోసం ఎదురు చూస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే మంచి సంకల్పం తో కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహిస్తుందన్నారు. కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కు దరఖాస్తు చేసుకునే చివరి తేదీ 01- 02-2025. పరీక్ష తేదీ 23-03-2025 గా నిర్ణయించి దానికి సంబంధించిన పోస్టర్ ను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల లో విడుదల చేస్తారని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమం లో వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరంపల్లి రామారావు, ఎదునూరి సీతారాములు, ధార్న శేఖర్, బోళ్ళ గంగారవు, పనితి శ్రీను,మిట్టపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ

చేసిన... వైరా మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 12 (అక్షరంన్యూస్)**
వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు సుమారు వైరా నియోజకవర్గాలను ఐదు మండలాలకు వైరా టౌన్ నందు 9,19,000 రూపాయల విలువగల 26 చెక్కులు అందించడం జరిగింది, వైరా రూరల్ నందు 12, 63, 500 రూపాయలు విలువగల 34 చెక్కులను అందించడం జరిగింది, కొణిజర్ల మండలం నందు 19,82,500 రూపాయల విలువగల 64 చెక్కులను అందించారు, ఏన్కూర్ మండలం నందు 16,58,500 రూపాయల విలువగల 49 చెక్కులను అందించారు, సింగరేణి మండలం నందు 12,68,000 రూపాయల విలువ గల 42 చెక్కులను అందించారు. జూలూరుపాడు మండలం నందు 6,89,500 రూపాయల విలువగల 24 చెక్కులను అందించారు. అదర్స్ కు ఇంకో చెప్పు 30,000 వేల రూపాయల చెక్కును అందించడం జరిగింది మొత్తంగా నియోజకవర్గంలో 78,11,000 విలువగల 240 చెక్కులను పంపిణీ చేశారు .సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ....పేద ప్రజలు అనారోగ్యానికి గురై వివిధ ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి చేదోడు వాదోడుగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయ నిధి నుంచి ఎంతో కొంత ఆర్థిక సహాయం కింద ఈ సహాయాన్ని అందించడం జరుగుతుంది సహాయం మీ అందరికీ ఆర్థిక ఉపశమనాన్ని ఇస్తుందని ఆకాంక్షిస్తున్నాను... ఈ కార్యక్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులు, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు...

## విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే పాయం...



**భద్రాద్రి కొత్తగూడెం,పినపాక, జనవరి12(అక్షరంన్యూస్):**
మండలంలోని సింగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ ముద్దులగూడెంలో కె బి ఎస్ సహకారంతో నిర్వహించిన క్రికెట్, వాలీబాల్, ముగ్గుల పోటీలకు విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందించడం కొరకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. క్రికెట్ ఫైనల్ లో గెలుపొందిన బయ్యారం టీం కి 20,000 వేలు సెకండ్ ప్రైజ్ మద్దులగూడెం టీం కి 10,000 వేలు మారేయూ వాలీబాల్ ఫస్ట్ ప్లేస్ పాండురంగాపురం 20,000 వేలు సెకండ్ ప్లేస్ బయ్యారం 10,000 థర్డ్ ప్లేస్ మద్దులగూడెం 5,000 వేల సీల్డ్స్ అందించారు.ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలు ఫస్ట్ ప్లేస్ వై కుమారి 5000 వేలు, సెకండ్ ప్లేస్ కె వైష్ణవి 3,000 వేలు, థర్డ్ ప్లేస్ వై శ్రీదేవి 2,000, ఫోర్త్ ప్లేస్ పి మౌనిక 1,000 రూపాయల బహుమతులను అందించారు. అనంతరం పినపాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రీడాకారులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే పాయాన్ని కాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంత ఘనంగా ఎటువంటి ఇబ్బందులు గొడవలు లేకుండా క్రీడలను నిర్వహించిన మేనేజ్మెంట్ వారిని అభినందించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారులకు అండగా ఉంటుందని యువత చెడు మార్గంలో పోకుండా విద్య మరియు క్రీడల్లో ఆసక్తి చూపాలని క్రీడలు ఆడడం వలన ఆరోగ్యం,మానసిక ఉల్లాసము కలుగుతుంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బయ్యారం ఎస్సై రాజ్కుమార్ ,పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథ , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామికి లక్ష బిల్వార్చన

### బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 12 (అక్షరం న్యూస్):**
ప్రముఖ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం వీరభద్ర స్వామికి ఆలయ అర్చకులు లక్ష బిల్వార్చన నిర్వహించారు. లోకకళ్యాణార్థం స్వామివారికి నిర్వహించే లక్ష బిల్వార్చన లో భాగంగా ముందుగా ఆలయ అర్చకులు స్వామివారికి గణపతి పూజ, పుణ్యాహవచనం, నిత్యోపాసన, నిత్య హెూమాలు, హారతి, మంత్రపుష్పం గావించి లక్ష ప్రతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం మహాన్యాసం, మహా లింగార్చన, జ్యోతిర్లింగార్చన, బిల్వార్చన గావించి తీర్థ ప్రసాద వితరణ చేసినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. లక్ష బిల్వార్చన లో స్వామివారికి సమర్పించే ఒక్కొక్క త్రిదళం తో త్రిజన్మ పాప సంహారం జరుగుతుందని, తద్వారా కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఇందులో ఆలయ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఈవో కిషన్ రావు, ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, శ్రీకాంత్, వినయ్ శర్మ ఉన్నారు.

## ఇందిరాగాంధీ వారసత్వం పుణికిపుచ్చుకున్న మహిళానేత ప్రియాంక..

### రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల..



**భద్రాద్రి కొత్తగూడెం, పాల్వంచ జనవరి 12 (అక్షరంన్యూస్)**
దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన కుటుంబం, దేశ మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల వారసత్వం పుణికిపుచ్చుకున్న మహిళానేత ప్రియాంక గాంధీ అని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, యుపిఏ మాజీ చైర్మన్, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ కుమార్తె, అఖిల భారత కాంగ్రెస్ నేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోదరి, కేరళ రాష్ట్రం వాయనాడ్ నుండి ఇటీవల పార్లమెంట్ సభ్యురాలిగా ఎన్నికైన ప్రియాంక గాంధీ రాబర్ట్ వధేరాలి జన్మదినం సందర్భంగా పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్ నాయకత్వంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాల్వంచలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సోనియా, రాహుల్ ల బాటలో మరో జన నేతగా ప్రియాంక గాంధీ పార్లమెంట్ సభ్యురాలు అయిందని, కాంగ్రెస్ కార్యకర్తలు, దేశ ప్రజలు ఆమెను ఆదరించాలనీ, సంపూర్ణ మద్దతు తెలపాలని కొత్వాల అన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు చింతా నాగరాజు, కాపా శ్రీనివాసరావు, ఉండేటి శాంతివర్ధన్, భాషాబోయిన అశోక్, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, ఎస్ కె చాంద్ పాషా, వాసుమల్ల సుందర్ రావు, ఎస్ కె షఫి, జాలే కరుణాకర్ రెడ్డి, సందు ప్రభాకర్, బండి నాగరాజు, బొశెట్టి సాంబయ్య, బాదర ఉపేందర్, జర్పుల లింగయ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద స్ఫూర్తితో యువతకు ఆదర్శం



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 11 / అక్షరం న్యూస్ :**
స్వామి వివేకానంద ప్రసంగాలతో భారత జాతిని మేల్కొల్పారని, దేశ యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపడంతో పాటు వారికి కర్తవ్యాన్ని బోధించారని శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మల్లిక్ అన్నారు. స్వామి వివేకానంద స్వామి 162వ జయంతి సందర్భంగా కిస్మత్పూర్ లోని వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమం లో రాహుల్, సుజీత్, దినేష్, లక్ష్మణ్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం

### మున్సిపాలిటీ పరిధిలో పేదలకు వర్తింపచేయాలి.. పేదలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలి..
### మున్సిపాలిటీ పరిధిలో పేదలందరికీ జాబ్ కార్డ్ ఇవ్వాలి... రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ(ఎం) డిమాండ్..

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 12 (అక్షరంన్యూస్)**
వైరా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలో పేదలకు వర్తించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సంవత్సరానికి 12 వేల రూపాయలు వర్తింపచేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైరా మున్సిపాలిటీలో దాదాపు నాలుగు వేల కుటుంబాలు పేదరికంలో ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తించే అవకాశం లేకుండా ఉందని దీనివల్ల తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వైరా మున్సిపాలిటీ మొత్తం కూడా వ్యవసాయ ఆధారిత ప్రాంతం, గ్రామీణ ప్రాంతాలతో కూడుకొని ఉందని గ్రామీణ పేదలు మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే పేదలకు ఉపాధి హామీ కోల్పోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు పేదలందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు అందిస్తామని హామీ ఇచ్చి అమలకు వచ్చేసరికి



మున్సిపాలిటీ పరిధిలో పేదలకు వర్తించకుండా నిర్ణయం చేయటం సరైనది కాదని బోడిపూడి భవనంలో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో అన్నారు. ప్రభుత్వం తన ఆలోచనని మార్చుకొని మునిసిపాలిటీ పరిధిలో పేదలకు కూడా 12 వేల రూపాయల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి, మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు ఉపాధి హామీ పనులు కల్పించే విధంగా ప్రజలందరికీ ఉపాధి హామీ జాబ్ కార్డులు ఇప్పించేందుకు చొరవ చూపాలని, లేనిపక్షంలో సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో పేదలను సమీకరించి ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని వారు తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం సాధించడం కోసం పేదలంతా కలిసికట్టుగా పోరాటాలకు సిద్ధం కావాలని వారు కోరారు.

## కొత్తకొండ జాతరలో కట్టుదిట్టమైన భద్రత

### 500 మంది పోలీసులతో భారీ బందోబస్తు

### నిఘా నీడలో జాతర పరిసరాలు- ఖాజీపేట ఏసిపి తిరుమల్





**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 12(అక్షరం న్యూస్):**
కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల జాతరకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఖాజీపేట్ ఏసిపి తిరుమల్ తెలిపారు. ఆదివారం కొత్తకొండ జాతరలో బందోబస్తుపై పోలీస్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. సోమవారం నుండి బుధవారం వరకు కొత్తకొండ జాతర పరిసర ప్రాంతాలు పోలీసుల ఆధీనంలో ఉంటుందన్నారు. జాతర బందోబస్తుకు భారీ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 500 మంది పోలీస్ బలగాలతో జాతరలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు.6 ఏసీపీలు, 15 మంది సిఐలు, 32 మంది ఎస్ఐలు, పలువురు హెడ్ కానిస్టేబుల్ తో సుమారు 500 మంది పోలీసులు, టాస్క్ ఫోర్స్, షీ టీమ్స్, స్పెషల్ పార్టీ బృందాలు బందోబస్తులో పాల్గొంటున్నట్లు వెల్లడించారు. ఆలయానికి చేరుకునే మార్గాల్లో చెక్ పోస్టులను, భారీ గేట్లను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. తమ సిబ్బంది ఎక్కడివారు అక్కడే అనుక్షణం డేగ కన్ను వేసి ఉంటారని, ముఖ్యంగా చైన్స్ స్నాచర్స్, పిక్ ప్యాకెటర్ల ను, మహిళలపై ఈవ్ టీజింగ్ ఆట కట్టించేందుకు పోలీసులు నిరంతరం జాతరలో తిరుగుతుంటారని తెలిపారు. 68 సీసీ కెమెరాలు,2 డ్రోన్ కెమెరాలతో జాతర పరిసరాలను అనుక్షణం పర్యవేక్షించనున్నట్లు పేర్కొన్నారు. ఎలాంటి తొక్కిసలాట జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. జాతరలో విఐపి దర్శనాలకు అనుమతి లేదని, భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. భక్తులకు ఇబ్బందులు కలిగించేలా ఎవరైనా వ్యవహరించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జాతర పరిసర ప్రాంతాలు నిఘా నీడలో ఉంటుందని, భక్తులంతా ప్రశాంతంగా వీరభద్ర స్వామి దర్శించుకోవాలని సూచించారు. ఇందులో ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, వంగర ఎస్సై దివ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన వ్యక్తి స్వామి వివేకానంద : కాశిగారి యాదగిరి



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 12 / అక్షరం న్యూస్ :**
భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన వ్యక్తి స్వామి వివేకానంద అని తెలంగాణ పద్మశాలి సంఘం కార్యదర్శి కాశిగారి యాదగిరి అన్నారు. స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా పద్మశాలిపురంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. హిందూ మత ఔన్నత్యాన్ని, భారత దేశ సాంస్కృతిక, చారిత్రక వారసత్వం, వైభవాన్ని ప్రపంచ సర్వమత మహాసభలో స్వామి వివేకానంద చాటి చెప్పారని అన్నారు. తన ప్రసంగాలతో భారత జాతిని మేల్కొల్పారని తెలిపారు. దేశ యువతలో ఆత్మ విశ్వాసాన్ని నింపడంతో పాటు వారికి కర్తవ్యాన్ని బోధించారని చెప్పారు. ఈ కార్యక్రమం లో ధనుంజయ్ టి. ప్రేమ్ గౌడ్, శేఖర్, స్థానికులు పాల్గొన్నారు.

## రైతు సంఘంలో సభ్యులుగా చేరండి ..

### సమస్యలు పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడదాము ..

### సంక్రాంతి భోగి మంటల్లో నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం దగ్ధం చేయాలి ..

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బొంతు సమత

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా జనవరి 12, (అక్షరంన్యూస్)**
వైరా:- నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం సంయుక్త కిసాన్ మోర్చ పిలుపు మేరకు సంక్రాంతి భోగి మంటల్లో దగ్ధం చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బొంతు సమత అన్నారు. ఆదివారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా సుందరయ్య నగర్ లో ఇంటింటికీ రైతు సంఘం సభ్యులు చేర్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమత మాట్లాడుతూ రైతులు అందురు రైతు సంఘం లో చేరి సమస్యలు పరిష్కారం కోసం సంఘటిత పోరాటం చేయాలని కోరారు, కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ వ్యవసాయ మార్కెట్లు తీసుకు వచ్చే ప్రయత్నం విరమించుకోవాలని డిమాండ్ చేశారు, రైతులందరికీ రుణమాఫీ పూర్తి చేయాలి అని, ధాన్యం బోనస్ రైతులు బ్యాంకు ఎకౌంటు లో జమచేయాలని డిమాండ్ చేశారు.



## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ముగ్గులు...

### సంక్రాంతి వైభవంగా జరుపుకోవాలి...
### ఐదవ వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత
### ఐదో వార్డులో ఘనంగా ముగ్గుల పోటీలు...





**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 12 (అక్షరంన్యూస్)**
వైరాలోని షిరిడి సాయిబాబా మందిరం దగ్గర ఐదవ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మందిరం దగ్గర మహిళలకు ముగ్గులు పోటీలు రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ పోటీలకు మహిళల నుంచి విశేష స్పందన లభించింది మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతులను శ్రీమాన్ మెటల్ జనరల్ స్టోర్స్ వారు అందించారు. మొదటి బహుమతి రూ 3116లు రాయల కృపారుడు రెండో బహుమతి రూ 2116లు రంగ సత్యనారాయణ వాసవి దంపతులు మూడో బహుమతిని రూ 1516 తల్లపురెడ్డి కృష్ణారెడ్డి అందించారు. కన్సోలేషన్ బహుమతులను మిట్టపల్లి శ్రీనివాసరావు క్లాత్ స్టోర్స్ మిట్టపల్లి జగన్ మోహన్ రావు లక్ష్మీ దంపతులు అందించారు. అనంతరం ఐదవ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ తెలుగు మహిళల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకగా రంగవల్లికలు నిలుస్తాయని మహిళలు సంక్రాంతి సంబరాన్ని తలపించేలా ముగ్గులు వేశారని సంక్రాంతి పండుగ అనగానే రంగులు పతంగులు ముగ్గులు గంగిరెద్దులు గొబ్బెములు హరిదాసులతో తెలంగాణ సాంప్రదాయ సంక్రాంతిని అంగరంగ వైభవంగా ప్రజలందరూ జరుపుకోవాలని అన్నారు. సంపదకు ఆదిదేవత లక్ష్మీదేవిని తెల్లవారుజామున ప్రతి వీధిలోకి వస్తుందని ఏంటే ముందు అయితే శుభ్రంగా తుడిచి కల్లాపు జల్లి ముగ్గు వేసి ఉంటుందో ఆ ఇంట్లోకి లక్ష్మీదేవి ప్రవేశిస్తుందని అంటారని అన్నారు. ఆయురారోగ్యాలతో ధనధాన్యాలతో సుఖశాంతులతో ఇంటిని నింపుతుందని విశ్వసిస్తారని అన్నారు.

అందుకే తెల్లవారుజామున ముగ్గు వేసిన ఇంట్లోకి క్రిమి కీటకాలు రావని అంతరించిపోతున్న సంస్కృతి సాంప్రదాయాలను నేటి మహిళలు యువత ముందుకు తీసుకెళ్లాలని ఆమె అన్నారు. అనంతరం మాదినేని దుర్గాప్రసాద్ సునీత దంపతుల కుమార్తె హారిక పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు .గెలుపొందిన మహిళలకు. బహుమతులను ఐదవ వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత సాయిబాబా మందిరం చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు కోశాధికారి లగడపాటి బోస్ రంగ సత్యనారాయణ వాసవి దంపతులు మిట్టపల్లి జగన్మోహన్ రావు లక్ష్మీ దంపతులు రాయల జగదీష్ అన్నపూర్ణ దంపతులు పుప్పాల అనంతరామయ్య నల్లమోతు లక్ష్మీనారాయణ మాదినేని లక్ష్మణరావు మాదినేని దుర్గాప్రసాద్ బహుమతులను అందించారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎంపిక




**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ జనవరి 12(అక్షరం న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ గ్రామ కమిటీ అధ్యక్షులు గుమ్మడి సమ్మయ్య అధ్యక్షతన ఆదివారం రోజున కొత్తగూడ మండల కేంద్రం లో నిర్వహించరు ఈ సర్పంచ్ అభ్యర్థి ఎన్నిక కు ముఖ్య అతిథిగా వీరనేని వెంకటేశ్వర్లు డీసీసీ ఉపాధ్యక్షులు హాజరైయారు కొత్తగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని. కిష్టాపూరం.మైలారం. గాంధీనగర్. కొత్తగూడ టౌన్. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అందరూ హాజరైయారు ఈ సందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షులు వీరనేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాబోవు స్థానిక సర్పంచ్ ఎన్నికలకోసం ఈ సమావేశం ఏర్పాటు చేసుకున్నామని పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మీ అభిప్రాయాలతో సర్పంచ్ అభ్యర్థి ఎన్నిక చేసుకుందామని అని అన్నారుసర్పంచ్ అభ్యర్థి గా మల్లెల రణధీర్కొత్తగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని కిష్టపురం కొత్తగూడ మైలారం గాంధీనగర్ గ్రామలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పార్టీ కార్యకర్తలు అందరు కలిసి మల్లెల రణధీర్ గారిని కొత్తగూడ గ్రామ పంచాయతీ నుండి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో గుమ్మడి సమ్మయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు డీసీసీ ఉపాధ్యాక్షులు వీరనేని వెంకటేశ్వర్లు హలవత్ సురేష్ రాజం సారంగపాణి సాంబయ్య బానోత్ రవీందర్ మల్లెల లక్ష్మణ్. రాము యంకు బోడ ఈర్య మల్లెల బాబు అరెం స్వామి చుంచ వీరస్వామి వజ్జ బాలరాజు హెూటల్ లక్ష్మణ్ బూర్క నారాయణ కొప్పుల సోమయ్య సిరిగిరి సురేష్ ఏంపల్లి కృష్ణ మల్లెల వీరస్వామి సారయ్య.ఎండీ యాకుబ్ రమటెంకి ప్రభాకర్ మిడతపల్లి యాకయ్య తీగల ప్రేమ్ సాగర్ రమేష్ జిమ్మిడి సర్దార్ బానోత్ శ్రీను శ్యామల నాగరాజు కె లాలు కంగాల నాగేశ్వర్రావు బుర్కా లక్షమయ్య కాసనా పాకాల స్వామి ఎండీ ఇమ్రాన్ ఆఫ్సర్ పాషా యాకుబ్ పాషా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12 (అక్షరంన్యూస్)**

తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా ప్రతీ ఇంటిలో పండుగ సంబరాలు నింపే సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలందరికీ బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు, ప్రతి ఇంటా పచ్చని తోరణాలు, రంగవల్లులు అలంకరించుకుని ప్రజలంతా సంతోషాలు పంచుకోవాలని ఆకాంక్షించారు. పాడిపంటలతో రైతులు ఉల్లాసంగా ఉండాలని, కార్మికులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు ఈ పండుగను సుఖసంతోషాలతో జరుపుకుని భోగభాగ్యాలు సంపాదించాలని ఆకాంక్షించారు. సాంప్రదాయ పూజలతో, కుటుంబ సమేతంగా పండుగ వేడుకలు జరుపుకుని ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని కోరుకుంటూ నామ తన సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు.

## చిత్తారు సింహాద్రి కు మాజీ ఎంపీ నామ పరామర్శ..



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12 (అక్షరంన్యూస్)**

అఖిల భారత యువ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, టిపిసి కమిటీ మాజీ సభ్యులు చిత్తారు సింహాద్రి తండ్రి హుస్సేన్ ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం ఖమ్మం కార్పొరేషన్ మధురానగర్‌లోని సింహాద్రి నివాసానికి వెళ్లి హుస్సేన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకుని, సింహాద్రి తో పాటుగా వారి తమ్ముడు విశ్వనాధంను మరియు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో నామ వెంట గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్, మొర్రిమేకల కోటయ్య, చేతుల నాగేశ్వరరావు, వాకదని కోటేశ్వరావు, పొదిల భూపతి, లింగరాజు, బంధం నాగేశ్వరరావు, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, నవీన్ తదితరులు ఉన్నారు.

## వివేకానంద ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తిదాయకం



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 12 / అక్షరం న్యూస్ :**

దేశం గర్వించదగ్గ మహనీయుడు స్వామి వివేకానంద అని బి.జె.ఎం.సి అల్ కాలనీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కిస్మత్పూర్ లో శేఖర్ ముధిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం లో ముప్పై ఎనిమిది సారి రక్త దానం చేశారు. వివేకానందుడి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నరేందర్ బాబు మాట్లాడుతూ యువకులు స్వామి వివే కానందుని స్ఫూర్తితో సన్మార్గంలో నడవాలని అన్నారు.సమాజంలో ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని తెలిపారు. స్వామి వివేకానంద రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగ తత్త్వ శాస్త్రాలకు సంబంధించి సమాజంలో అత్యంత ప్రభావాన్ని కలిగించిన ప్రఖ్యాత ఆధ్యాత్మికవేత్త వివేకానందుడు అన్నారు. రక్తదానంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమం లో యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భూ వివాదాల పరిష్కారానికి కృషి..

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దు వివాదాల పరిష్కారానికి చర్యలు..**

**ప్రభుత్వ భూములలో మైనింగ్ పట్ల నివేదిక అందించాలి..**

**నూతన చట్టానికి రూపొందించే రూల్స్ పై సలహాలు అందించాలి..**

**రెవెన్యూ , అటవీ భూములలో ఉన్న సమస్యల పరిష్కారం, రెవెన్యూ, ప్రైవేట్ వ్యక్తుల మధ్య ఉన్న భూ వివాదాలపై రెవెన్యూ అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12 (అక్షరంన్యూస్)**





రెవెన్యూ, అటవీ భూ వివాదాల పరిష్కారానికి కార్యాచరణ చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.ఆదివారం మంత్రి, ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ లోని తన నివాసంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో రెవెన్యూ , అటవీభూములలో ఉన్న సమస్యల పరిష్కారం, రెవెన్యూ ప్రైవేట్ వ్యక్తుల మధ్య ఉన్న భూ వివాదాల పై సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్మెంట్ పట్టాలలో గత 40 సంవత్సరాలుగా క్షేత్ర స్థాయిలో రైతులు సాగు చేస్తున్నారని, రైతులకు ఉన్న భూ సమస్యలు రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పని చేసి పరిష్కరించాలని అన్నారు. భూముల సర్వే కోసం అవసరమైతే అధునాతన సామాగ్రిని సైతం అందుబాటులోకి తెస్తామని మంత్రి అన్నారు. జిల్లాలోని ప్రతి నియోజక వర్గంలో ఒక గ్రామాన్ని ముందస్తుగా పైలెట్ క్రింద ఎంపిక చేసుకుని అక్కడ రెవెన్యూ, అటవీ సమస్యల భూ వివాదాల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మంత్రి అన్నారు. అటవీ భూములకు సంబంధించి సరిహద్దు వద్ద అధునాతన పరికరాలతో సర్వే చేపట్టి పక్కాగా నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో 15 సర్వే నెంబర్ లలో 1500 ఎకరాలు రెవెన్యూ, అటవీ భూముల బౌండరీ సమస్య ఉందని, దీనిని సర్వే ద్వారా పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ముందుగా ఒకే దగ్గర ఉన్న సర్వే నెంబర్ లలో సర్వే చేయాలని అన్నారు. విదేశాలలో ఉన్న వ్యక్తులు కూడా తమకు భూమి ఉందని చెబుతున్నారని, అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి భూములు ఎవరి దగ్గర ఉన్నాయి వంటి వివరాలను పక్కాగా సేకరించాలని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూముల ఆక్రమణలపై నివేదిక అందించాలని అన్నారు. జిల్లాలో మైనింగ్ క్వారి కోసం రెవెన్యూ భూములు ఎక్కడ కేటాయించారు, ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం వంటి అంశాలపై నివేదిక పరిశీలించాలని మంత్రి జిల్లా కలెక్టర్ కు సూచించారు. అధికారికంగా ఇచ్చిన మైనింగ్ అనుమతుల కంటే క్షేత్ర స్థాయిలో అదనంగా అక్రమంగా నడుస్తున్నాయని, వీటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని, క్వారీల ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం నష్టపరిచే వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో లీజు సమయం ముగిసిన ప్రభుత్వ భూములలో మైనింగ్ క్వారీలు మూసివేసి పనికి వచ్చే భూముల వివరాలతో కలెక్టర్ కు నివేదిక అందించాలని, అక్కడ పేదలకు ఇండ్ల నిర్మాణం లేదా సదరు భూములను ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా ప్రణాళికలను రూపొందిస్తామని మంత్రి తెలిపారు. నూతన రెవెన్యూ చట్టానికి సంబంధించి నిబంధనలను సిద్ధం చేస్తున్నామని, క్షేత్రస్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి ఉపయోగంగా ఉండే విధంగా రూల్స్ ఏర్పాటు గురించి అధికారులు తమ సలహాలను అందజేయాలని మంత్రి తెలిపారు. సమీక్ష లో లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి జిల్లాలో దాదాపు లక్షన్నర ఎకరాల అటవీ భూమి ఉందని, వీటిలో కొన్ని సర్వేల్లో సమస్యలు ఉన్నాయని తెలుపుతూ ప్రాంతాలవారీగా, సర్వే వారీగా ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు. రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఆర్డీవో లు, నరసింహారావు, రాజేందర్, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండగల స్వర్ణోత్సవ వేడుకలు ...

**-స్వర్ణోత్సవ వేడుకలకు 5000 మందికి పైగా హాజరైన పూర్వ విద్యార్థులు...**

**– అతిథి మర్యాదలు..ఆత్మీయ పలకరింపులు... గురువులకు సన్మాన కార్యక్రమాలు .**




**భద్రాద్రికొత్తగూడెం, పినపాక, జనవరి12(అక్షరంన్యూస్):**

మండలంలోని ఏడూళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యా ర్థుల స్వర్ణోత్సవ వేడు కలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గత 50 ఏళ్లలో ఆ పాఠశాలలో విద్యనభ్యసించి, హాజరైన వారికి పూర్వ విద్యార్థుల కార్య నిర్వాహక కమిటీ మర్యాదలు చేశారు. వచ్చినవారు ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకుని అలనాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ ఎస్ బ్రహ్మారెడ్డి మాట్లాడారు. జాతీయ స్థాయిలో అత్యున్నత సర్వీసుల్లో సేవలంది స్తున్న ఐఆర్ఎస్ లు రాయ వెంకటేశ్వర్ రెడ్డి, కంది ప్రవీణ్, జడ్పీ సీఈఓ గా విధులు నిర్వహిస్తున్న హరిహరనాథ్, ఎన్నారైలుగా స్థిరపడ్డ కంది విశ్వ భరత్ లతో పాటు, పలువురు వైద్యులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, న్యాయవాదులుగా, వ్యాపార వేత్తలు, ప్రజా ప్రతినిధులుగా ఈ పాఠశాల నుంచి చదువుకుని మంచి ప్రయోజకులు గా తయారయ్యారన్నారు. అనంతరం ఐ ఆర్ ఎస్ లు రాయ వెంకటేశ్వర్ రెడ్డి, కంది ప్రవీణ్ లు మాట్లాడారు. ఈ పాఠశాల నుంచి ఎంతో మంది విద్యావంతులు అత్యున్నత స్థాయిలో ఉన్నారని, భవిష్యత్తులో ఇంకా ఎందరో విద్యావంతులు తయారు కావాలనే సదాశయం తో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలకు శాశ్వత క్రీడా మైదానాన్ని కూడా కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల లో పని చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వేడుకల సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి సుమారు 5000 మంది హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు.

## రిటైనింగ్ వాల్ నిర్మాణ భూసేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలి.....

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి**



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12 (అక్షరంన్యూస్)**

మున్నేరు నది కిరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించేందుకు అవసరమైన భూమి సేకరణకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.ఆదివారం మంత్రి, ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ లోని తన నివాసంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ, భూసేకరణ పనుల పురోగతిపై సమీక్షించారు.మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ వివరాలను, నిర్మాణ పురోగతిని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా లిమంత్రి మాట్లాడుతూ,లి మున్నేరు నదీ తీరం వెంబడి రూ. 690 కోట్లతో 17 కిలోమీటర్ల ఆర్‌సిసి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించిందని, రెండు వైపులా గోడ నిర్మాణానికి ప్రస్తుత అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి నందు 5.1 కిలో మీటర్లు రూరల్ మండలం వైపు, 1.7 కిలో మీటర్ల ఖమ్మం అర్బన్ వైపు నిర్మించవచ్చని అన్నారు.మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం , భూ సేకరణపై పురోగతి వివరాలను ప్రతి రోజూ తెలియజేయాలని అన్నారు. మున్నేరు నది వద్ద క్లియర్ గా ఉన్న 8 కిలో మీటర్ల మేర ట్యాగింగ్ చేయాలని, ఫీల్డ్ లో పెద్ద ఎత్తున అదనపు బృందాలను ఏర్పాటు చేసి పనులు ముమ్మరంగా జరిగేలా చూడాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి సేకరించాల్సిన ప్రైవేట్ భూముల యజమానులతో చర్చించి సదరు భూములను వెంటనే స్వాధీనం చేసుకునే దిశగా తహసిల్దార్ చర్యలు తీసుకోవాలని అన్నారు. జనవరి 15 నుంచి భూ సేకరణ పురోగతిని ప్రతి రోజూ పర్యవేక్షిస్తానని మంత్రి అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి పురోగతి పట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. జూలై 15 నాటికి రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేసేందుకు రోజువారి పనుల పుగతితో షెడ్యూల్ రూపొందించి జనవరి 16 నాటికి సమర్పించాలన్నారు. ప్రభుత్వ భూములలో రిటైనింగ్ వాల్ నిర్మాణం జరిగే లోపు భూసేకరణ ప్రక్రియ పూర్తి అయ్యేలా ప్రాధాన్యతతో రెవెన్యూ అధికారులు పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఇఇ అనన్య, ఆర్డీఓ నరసింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## కాల్వ శ్రీరాంపూర్ లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 12 అక్షరం న్యూస్:**

బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహా ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేసి యువత స్వామి వివేకానంద మార్గదర్శనలో నడుస్తూ సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్, పురెల్ల దిలీప్, ఉప్పుల కుమార్, సిరిపురం రమేష్, సాయి, చల్ల శ్రవణ్, దుస్త సాయి, ఉమ్మడివేణ, అనిల్, తాటికొండ శ్రావణ్, క్రాంతి, శంకర్, పాల్గొన్నారు

## మంద కృష్ణ మాదిగ ను కలిసిన జైభీమ్ యువసేన..



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 12 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా వైరా మండలం శాంతినగర్ కి చెందిన జై భీమ్ యువసేన యూత్ సభ్యులు, హైదరాబాద్ లో ముషీరాబాద్ ప్రెస్ క్లబ్ నందు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జై భీమ్ యువసేన నాయకులు కరీష రమేష్ మాట్లాడుతూ ఫిబ్రవరి 7వ తారీఖున జరగబోయే గొంతుకుల, లక్ష డప్పుల కార్యక్రమంలో మా వంతుగా సహకరిస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అనేది సామాజిక న్యాయమని, ఎస్సీ వర్గీకరణకు ప్రతి ఒక్కరు కూడా మద్దతు తెలుపుతున్నారని. తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మాదిగ జాతి మాదిగ ఉప కులాలు రుణపడి ఉంటాయని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పమ్మి దాసు, కాకాటి నరసింహారావు, కుక్కల నాగభూషణం, చాట్ల దానియేలు, దేవరపల్లి కాంతారావు, నల్లగట్ల సాయి, కాకాటీ వినోద్ కుమార్ ,పమ్మి సైదులు, పింగళి చలపతి, మోదుగు కృష్ణ, పీడియాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## 1983 బ్యాచ్ కానిస్టేబుల్స్ ఆత్మీయ సమ్మేళనం...




**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12 (అక్షరంన్యూస్)**

ఆదివారం1983 బ్యాచ్ కానిస్టేబుల్స్ ఆత్మీయ సమ్మేళనం కావేరి హెూటల్, ఖమ్మం నందు ఉత్సాహంగా జరిగినది. 42 మంది విజయనగరం ట్రైనింగ్ సెంటర్ నందు శిక్షణ పొందిన అనంతరం వివిధ స్టేషన్స్ లో వివిధ హెూదాలలో పని చేసి చివరకు ఎస్సై మరియు సీఐ హెూదాల వరకు చేరుకున్నారు. ఆ సంతోశాన్ని అందరూ పంచుకున్నారు. 42 సహచరులలో 12 మంది సభ్యులను కోల్పోవడం జరిగినది, వారికి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబాలను కలుసుకోవాలని తీర్మానించినారు. రాబోయే రోజుల్లో కుటుంబాలతో సమ్మేళనం నిర్వహించుటకు తీర్మానించుకొని సమ్మేళనాన్ని ముగించినారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వరరావు రిటైర్డ్ ఎస్సైలు లక్ష్మీనారాయణ, రామారావు, సైదయ్య, కృష్ణారావు మొదలగు వారు పాల్గొన్నారు.

# నేడే భోగి పండుగ....

**భోగి పండుగ విశిష్టత..**

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 12 (అక్షరంన్యూస్)**

పెద్ద పండుగగా జరుపుకునే మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటిరోజును మనం భోగి పండుగగా జరుపుకుంటాం. దక్షిణాయనంలో సూర్యుడు రోజు రోజుకి భూమికి దక్షిణం వైపుగా కొద్ది కొద్దిగా దూరమవుతూ దక్షిణ అర్ధగోళంలో భూమికి దూరం అవడం వలన భూమిపై బాగా చలి పెరుగుతుంది. ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు సెగ కోసం భగ భగ మండే చలి మంటలు వేసుకునేవారు, ఉత్తరాయణం ముందురోజుకి చలి విపరీతంగా పెరగడం ఈ చలిని తట్టుకునేందుకు భగ భగ మండే మంటలు, దక్షిణాయనంలో ప్రజలు తాము పడిన కష్టాలను, బాధలను అగ్ని దేవుడికి ఆహుతి చేస్తూ రాబోయే ఉత్తరాయణంలో సుఖసంతోషాలను ఇమ్మని కోరుతూ వేసే మంటలు భోగి మంటలు అంటారని మన అందరికి తెలిసింది. మరైతే ఈ పండుగ రోజున భోగి మంటలు ఎందుకు వేస్తారో వాటి పురాణం మరియుశాస్త్రీయ కారణాలు" తెలుసుకుందాం..

భుగ్" అనే సంస్కృత పదం నుండి భోగి అనే పదం వచ్చింది. భోగం అంటే సుఖం. పూర్వం ఈ దినమే శ్రీ రంగనధాస్వామి లో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని దీని సంకేతంగా భోగి పండగ ఆచరణలోకి వచ్చిందనేది మన పురాణ గాద.. శ్రీ మహా విష్ణువు వామన అవతారం లో బలి చక్రవర్తిని పాతాళం లోకి తొక్కిన పురాణ గాద మనందరికీ తెలిసిందే అయితే తరువాత బలి చక్రవర్తికి పాతాళ రాజుగా ఉండమని, ప్రతి సంక్రాంతికి ముందురోజునపాతాళం నుండిభూలోకానికివచ్చిప్రజల్ని

ఆశిర్వదించమని వరమివ్వడం జరిగిందట. బలిచక్రవర్తి రాకను ఆహ్వానించడానికి భోగి మంటలు వేస్తారని మన పురాణాలలో చెప్పబడింది. కృష్ణుడు ఇంద్రుడికి ఒక పాఠం నేర్పుతు గోవర్ధన పర్వతం ఎత్తిన పవిత్రమ్మైన రోజు ఇదే. శాపవశంగా పరమేశ్వరుని వాహనమయిన బసవన్నని భూమికి పంపించి రైతుల పాలిట దైవాన్ని భూమికి దిగి వచ్చిన రోజు ఇదే అనేవి కూడా పురాణాల గాద.



సాదారణంగా అందరు చెప్పేది, ఇది చలి కాలం కనుక వెచ్చదనం కోసం మంటలు వేస్తారని. కానీ నిజానికి భోగి మంటలు వెచ్చదనం కోసం మాత్రమే కాదు, ఆరోగ్యం కోసం కూడా. ధనుర్మాసం నేలంతా ఇంటి ముందు పెట్టిన గొబ్బెమ్మలను పిడకలుగా చేస్తారు. వాటినే ఈ భోగి మంటలలో వాడుతారు.దేశిఆవు పేడ పిడకలనికాల్చడంవలనగాలి శుద్ధి అవుతుంది.సుక్ష్మక్రిములు నశిస్తాయి.ప్రాణవాయువు గాలిలోకి అధికంగా విడుదల అవుతుంది. దాని గాలి పీల్చడం ఆరోగ్యానికి మంచిది. చలికాలం లో అనేక వ్యాదులు వ్యాపిస్తాయి. ముఖ్యంగా శ్వాసకు సంబంధించిన అనేక రోగాలు పట్టి పిడిస్తాయి. వాటికి ఔషదంగా ఇది పని చేస్తుంది. భోగి మంటలు పెద్దవిగా రావడానికి అందులో రవి, మామిడి, మేడి మొదలైన ఔషద చెట్ల బెరడ్లు వేస్తారు. అవి కాలడానికి ఆవు నెయ్యని వేస్తారు. అగ్ని హెూత్రంలో వేయబడిన ప్రతి 10 గ్రాముల దేశి ఆవు నెయ్యి నుంచి 1 టన్ను ప్రాణవాయువు (%శీఇఎస్త్రవఅ%) ను విడుదల చేస్తుంది.ఈ ఔషద మూలికలు ఆవు నెయ్యి, ఆవు పిడకలని కలిపి కాల్చడం వలన విడుదల అయ్యే గాలి అతి శక్తివంతమైంది. మన శరీరం లోని 72,000 నడులలోకి ప్రవేశించి శరీరాన్ని శుభ్ర పరుస్తుంది. ఒకరికి రోగం వస్తే దానికి తగిన ఔషదం ఇవ్వవచ్చు, అదే అందరికి వస్తే అందరికి ఔషదం సమకూర్చడం దాదాపు అసాధ్యం. అందులో కొందరు వైద్యం చెయించుకొలేని పేదలు కూడా ఉండవచ్చు ఇదంతా ఆలోచించిన మన పెద్దలు అందరు కలిసి భోగి మంటల్లో పాల్గొనే సంప్రదాయాన్ని తెచ్చారు. దాని నుండి వచ్చే గాలి అందరికి ఆరోగ్యాన్ని ఇస్తుంది. కులాలకు అతీతంగా అందరు ఒక చోట చేరడం ప్రజల మధ్యన దూరాలను తగ్గిస్తుంది, ఐక్యమత్యాని పెంచుతుంది. ఇది ఒకరకంగా అగ్ని దేవుడికి ఆరాధనా, మరోరకంగా గాలిని శుద్ధి చేస్తూ వాయుదేవునికి ఇచ్చే గౌరవం కూడా.కాని మనం ఫాషన్, సృజనాత్మకత పేరుతో రబ్బరు టైర్లను పెట్రోలు పోసి తగల బెట్టి, దాని విష వాయువులను పిలుస్తూ, కాలుష్యాన్ని చేస్తూ మన ఆరోగ్యాన్ని తగలేసుకుంటున్నాం. పర్యావరణాన్ని నాశనం చేస్తునం. ఉన్న రోగాలే కాక కొత్త రోగాలని తెచ్చుకుంటున్నాం. ఇక భోగి మంటల్లో పనికిరాని వస్తువులని కాల్చండి అని వింటుంటాం. పనికి రాణి వస్తువులు అంటే ఇంట్లో ఉండే ప్లాస్టిక్ కవర్లు, వైర్లు లాంటివి కావు. ఇక్కడ మనం చరిత్రకి సంబంధించిన ఒక విషయం గుర్తుకు తెచుకోవాలి. మన భారతదేశం లో ఉన్న జ్ఞాన సంపదను నాశనం చేస్తే కాని భారతదేశాని ఆక్రమించుకోలేమనుకున్న బ్రిటిషు దండుగులు, భోగి మంటల్లో పాత సామాన్లు తగల బెట్టాలనే నెపంతో అమాయక ప్రజలు ఎన్నో వందల సంవత్సరాలుగా వారసత్వంగా కాపాడుకుంటూ వస్తున్నఅతి ప్రాచిన తాళపత్ర గ్రంధాలను భోగి మంటల్లో వేసి కల్పించేసారు. నిజానికి భోగి మంటల్లో కచాల్సింది పాత వస్తువులని కాదు , మనలోని పనికి రాని అలవాట్లు, చెడు లక్షణాలు. అప్పుడే మనకున్న పీడ పోయి మానసిక ఆరోగ్యం, విజయాలు వస్తాయి.భోగి పళ్ళను పోయడంలోని అంతరార్ధం తెలుస్సుకుందాం...భోగి రోజున భోగి పళ్ళు పేరుతో రేగి పళ్ళను




పిల్లల మీద పోస్తారు. రేగి చెట్టుకు బదరీ వృక్షం అనే సంస్కృత పేరు. రేగి చెట్లు, రాగి పండ్లు శ్రీమన్నారాయణ స్వామి ప్రతి రూపం . ఇది సూర్యునికి ప్రీతిపాత్రమైన ఫలం. సూర్యుని రూపం, రంగు, పేరు కలిగిన రేగుపళ్ళతో నాణేలను కలిపి పిల్లల తలపై పోస్తారు. వాటిని తల పై పోయడం వలన శ్రీ లక్ష్మి నారాయణుల అనుగ్రహం మన పిల్లల పై ఉంటుంది అని, పిల్లలకి ఉన్న దిష్టి తొలగి పోయి వారి ఎదుగుదలకు తోడ్పడుతుందని మన పెద్దల విశ్వాసం.మన బాహ్య నేత్రాలకి కనిపించని బ్రహ్మ రంధ్రం మన తల పై భాగంలో ఉంటుంది. ఈ భోగి పండ్లను పోయి ఆ బ్రహ్మరంధ్రాన్ని ప్రేరేపితం చేస్తే, పిల్లలలు జ్ఞానవంతులు అవుతారు. రేగు పండ్లు సూర్య కిరణలలోని ప్రాణశక్తి ని అధికంగా గ్రహించి, నిల్వ ఉంచుకుంటాయి కనుక వీటిని తల మీద పోయడం వలన వీటిలోని విద్యుచ్ఛక్తి, శరీరం పై, ఆరోగ్యం పై ప్రభావాన్ని చూపించి మంచి ఫలితాలు ఇస్తాయి.అందువలనే పిల్లలకి భోగి పండ్లు పోసి అసిర్వాదిస్తారు.మన ప్రతి సంప్రదాయం వెనుక అనేక అర్ధాలు, అంతర్ధాలు, రహస్యాలు ఉంటాయి. అవి తెలియకపోయినంత మాత్రం చేత ఆచార, సాంప్రదాయాలను ముఢనమ్మకలు అనుకోవడం మూర?త్వం. వాటి విలువలను తెలుసుకొని చేసుకుంటే అవి మనకి మార్గదర్శకులు అవుతాయి.

## ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 12 అక్షరం న్యూస్:**

ఆర్జి–3 డివిజన్ లో ప్రవేట్ సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహిస్తూ ఇటీవల మృతి చెందిన ఆకుల శ్రావణ్ కుమార్ కుటుంబానికి ఆదివారం ఆర్జీ 3 డివిజన్ ఎస్ అండ్ పిసి మరియు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ పరామర్శించి ఆర్థిక సహాయం కింద 96600 రూపాయలు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబిరుద్దీన్ సీనియర్ ఇన్స్పెక్టర్ పోగుల స్వామి చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో యాక్టింగ్ జమిందార్ ఓదన్నా. బొచ్చు శంకర్, వైష్ణవి కాంట్రాక్టర్ సతీష్, కుమారస్వామి, మేడ రమేష్, అగ్గి నాగరాజు ప్రైవేట్ సూపర్వైజర్లు తూముల రాజేశం, కలవెన సదానందం, కన్నా వేన మహేందర్, ప్రవేట్ సెక్యూరిటీ గాడ్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద 152 వ జయంతి వేడుకలులి

**జేఎస్టీయూహెచ్,జేఏసీ స్టేట్ కన్వీనర్ ఆకుల స్వామి**

**బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సామాజిక కార్యకర్త కోమటిపల్లి రాజేందర్**



**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 12 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కూనారం రోడ్డు లో స్వామి వివేకానంద 152 వ జయంతి వేడుకలు ఆకుల స్వామి ,కోమటిపల్లి రాజేందర్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓ యువత మేల్కొండి మీ లక్ష్యాన్ని సాధించేవరకు ఆగకండి ,మీరు జీవించి ఉన్నంతకాలం నేర్చుకుంటూనే ఉండండి ,అనుభవమే ప్రపంచంలో మీకు ఉత్తమ గురువు, అని స్వామి వివేకానంద వ్యాఖ్యలను గుర్తు చేశారు ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆకుల రమేష్, కేశవులు , బండి మహేందర్ ,దాసరి సతీష్ రాజేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద బొంకూర్లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**పెద్దపల్లి రూరల్ జనవరి 12 అక్షరం న్యూస్,**

స్వామి వివేకానంద గారి 162 వ జయంతి వేడుక మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్ద బొంకూర్ గ్రామ పంచాయతీ వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది.స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాల వేసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది.ప్రపంచ దేశాలలో హైందవ జాతి గొప్పతనాన్ని, భారత దేశ ఔనాత్యాన్ని నలు దిశల చాటి చెప్పిన మహా యోధుడు, యోగి పుంగవుడు స్వామీ వివేకానంద అని కొనియాడుతూ బలమే నీ ఆయుధం బలహీనతే నీ మరణం అంటూ నినదిస్తూ, తాను అందించిన స్ఫూర్తి తోనే బానిస సంకెళ్ళను తెంచుకొని స్వతంత్ర భారతావణిగా ఏర్పాటు చేసుకోగలిగామని కొనియాడాడం జరిగింది..ఈ కార్యక్రమం లో మిట్టపల్లి శ్రీనివాస్, కలవేన రవి, బొంగాని వెంకటేష్, అబ్బోజు సాగర్, కలవేన రాయమల్లు, తోటపల్లి గణేష్, తోటపల్లి అవినాష్, కలవేన అక్షయ్, కారుపాకల బన్నీ,కడారి నిఖిల్,న్యాత మధునయ్య, అబ్బోజు పవన్ కళ్యాణ్, గైని దివిన్, కారుపాకల రమేష్,అబ్బోజు సత్యనారాయణ, రాజేశం, తిరుపతి,కల్వల కొమురయ్య, నిమ్మల రవి, శ్రీనివాస్, అనిల్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు..

## నందమూరి బాలకృష్ణ డాకు మహారాజుకి ఖని లో పాలాభిషేకం

**– యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి**



**జ్యోతి నగర్ , జనవరి 12 : పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

నటసింహ నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజు సినిమా విడుదల సందర్భంగా గోదావరిఖని లోని రాజేష్ టాకీస్ లో ఆదివారం ఉదయం షో టైమ్ లో నందమూరి బాలకృష్ణ అభిమానులు అంబరాన్ని అంటేలా సంబరాలు చేశారు. ముందుగా బాలకృష్ణ ఫ్లెక్సీకి పాలాభిషేకంచేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. టపాసులు పేల్చుకుంటు, జై బాలయ్య నినాదాలతో థియేటర్ పరిసరాలు మారుమోగేలా చేసారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. డాకుమహారాజు సినిమా విజయవంతం కావాలి అని యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు జనగామ తిరుపతి ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో జనగామ తిరుపతి తో పాటు బాలకృష్ణ అభిమానులు మర్రి ప్రకాష్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, అంజని తిరుపతి, రామ్ శంకర్, విజ్జిగిరి శ్రీనివాస్, అబ్బాస్, రాజు, బొంతల కుమార్, బొంతల శంకర్, నాగరాజు ఎన్టీఆర్ అభిమానులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు

## వైరా క్రాంతి జూనియర్ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు..



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 12 (అక్షరంన్యూస్)**

ఠాగూర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో క్రాంతి జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ముగ్గులు వేసి ముగ్గుల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సంక్రాంతి రవి కుమార్, మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను, పరిరక్షిస్తూ భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,భారతదేశంలో కులమతాలకు అతీతంగా పేద, ధనిక, బేధం లేకుండా జరుపుకునే అత్యంత ప్రముకమైన పండుగ అని అందేవిధంగా ఈ పండుగ భౌగోళి కపరంగా సూర్యుని మార్పునికూడా సూచిస్తుందని అన్నారు. ముగ్గులు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థలు చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, అధ్యాపకులు చైతన్య, లత, ధనమ్మ, ఎన్.ఎస్.ఎస్ పి.ఓ లింగారావు, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారావు, అధ్యాపకులు వేణు, మజీదు, రాము, నరేంద్ర, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అభాగ్యురాలికి అండగా.. శ్రీ సీతారామ సేవా సమితి

**– బియ్యం, నెలకు సరిపడా నిత్యవసర సరుకుల పంపిణీ**

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



కట్టుకున్న భర్తను కోల్పోయి... ముగ్గురు చంటి పిల్లలతో పుట్టెడు కష్టాల్లో ఉన్న ఓ అభాగ్యురాలికి శ్రీ సీతారామ సేవా సమితి అండగా నిలిచింది. బియ్యం, నిత్యవసర సరుకులు అందించి తామున్నామని భరోసా కల్పించింది. రామగుండం మజీద్ కార్నర్ కు చెందిన పల్లపు సునీత భర్త అకాల మృతితో కష్టాల పాలైంది. ముగ్గురు చంటి పిల్లలు, అచేతన స్థితిలో ఉన్న అత్తను పోషించుకోవడం కోసం పలు ఇళ్లల్లో పాచి పని చేస్తూ ఇంటిని నెట్టుకొస్తుంది. కొద్దిరోజులుగా ఆర్థిక ఇబ్బందులకు తోడు ఆకలితో అలమటిస్తున్నారన్న విషయం తెలుసుకున్న రామగుండం ఎన్టిపిసి కి చెందిన శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు స్పందించి మానవతా దృక్పథంతో ఆదివారం నాడు ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో నిరుపేద మహిళ సునీతకు బియ్యంతో పాటు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ చేయూతకు సహకరించిన తమ సంస్థ సభ్యులకు అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ కృతజ్ఞతలు తెలిపారు. కష్టాల్లో ఉన్న సునీతను ఆదుకోవడం కోసం దాతలు ముందుకు రావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు కంది సుజాత పాల్గొన్నారు.

## సనాతన ధర్మం గోప్పతనాన్ని ప్రపంచదేశాలకు చాటిచెప్పిన మహెూన్నత వ్యక్తి స్వామి వివేకనంద..!

**బిజేపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి.**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

వివేక నంద స్వామి జయంతి సంధర్బంగా రామగుండం బిజేపి పార్టీ ఆద్వర్యంలో మార్కండేయ కాలనీలోని పార్టీ కార్యాలయంలో వారి జయంతి వేడుకలని ఘనంగా నిర్వహించారు.వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సంధర్భంగా బిజెపి పార్టీ రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి మాట్లాడుతూసనాతన ధర్మం గొప్పతనాన్ని ప్రపంచదేశాలలోని పలు వేదికలపై ఎలుగెత్తి చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి స్వామి వివేకనందుడు అన్నారు..అంతటి మహెూన్నత వ్యక్తి జన్మదినాన్ని భారతీయులంతా ప్రతీ సంవత్సరం జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు..ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తిమంత్రాలుగా ఇప్పటికీ యువతలో చైతన్యాన్ని నింపుతున్నాయి అన్నారు..అతని వాగ్దాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది అన్నారు. ఎంతో మంది స్వామి వివేకానందుడికి శిష్యులయ్యారన్నారు..దేశం అభివృద్ధి చెందాలంటే అది యువత వల్లే సాధ్యం అవుతుందని,వారిని ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధికి యువత కృషి చెయ్యాలని ఈ సందర్బంగా పిలుపునిచ్చారు....ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు క్యాతం వెంకటరమణ,మండల అధ్యక్షులు కోడూరి రమేష్ ,గుండబోయిన భూమన్న,మిట్టపల్లి సతీష్ మరియుతడగొండ నర్సన్న,పాకాల నరసింహా రెడ్డి,పంగ రవి ,పెండ్యం సత్యనారాయణ,జక్కుల ప్రవీణ్,ఆకాశ్ గౌడ్,మాదరబోయిన రాకేష్,శ్రీనివాస్,పద్మ,అపర్ణ పాల్గొన్నారు.

## వైభవంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహెూత్సవం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మూడవ డివిజన్ జంగాలపల్లి గ్రామం లోని శ్రీ లక్ష్మి నరసింహ ఆలయంలో గోదా రంగనాథ కళ్యాణ మహెూత్సవ వేడుకలను హనుమాన్ సాయి డెవలపర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఎటూరి శ్రావణ్ చార్యులు ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో కళ్యాణ మహెూత్సవమును ఘనంగా జరిపించారు. పూజ కార్యక్రమంలో అర్చకులు రాంబాబు ఆచార్యులు భరద్వాజ్ ఆచార్యులు అభిలాష్ ఆచార్యులు వంశీ ఆచార్యులు విష్ణు ఆచార్యులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. పూజ కార్యక్రమంలో కంకణాల ముకుందర్ రెడ్డి శ్రీదేవి చందువట్ల రాజిరెడ్డి సరిత కొంతం సంతోష్ కుమార్ శ్రావణి శ్రీకాంత్ మమత పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు మూడవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్, సిద్ధ శంకర్, గోశిక శ్రీనివాస్ ధర్మాజీ లక్ష్మణ్ బరిగల సదానందం రాంపల్లి శ్రీనివాస్ భోగి నారాయణ, మేకల నారాయణ నరివేని రంగారావు అశోకరావు సాగి కిషన్రావు, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పటేల్ క్రికెట్ లీగ్ సీజన్-2 విజేతగా నిలిచిన రాయచూర్ జట్టు



**•ముగిసిన పటేల్ క్రికెట్ లీగ్ సీజన్ 2 పోటీలు**

**•బహుమతులను ప్రధానం చేసిన మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్**

కరీంనగర్ /జనవరి 12 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో గత మూడు రోజులుగా జరుగుతున్న పటేల్ క్రికెట్ లీగ్ సీజన్-2 పోటీలు ఆదివారం ఘనంగా ముగిశాయి. మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం , పటేల్ యూత్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో క్రీడాభిమానులు విశేషంగా పాల్గొన్నారు.

ఫైనల్ మ్యాచ్లో రాయచూర్ జట్టు గంగాధర జట్టును ఎదుర్కొని అద్భుతమైన ప్రదర్శనతో విజయం సాధించింది. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో పలువురు ముఖ్య అతిథులుగా హాజరై నమున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ పురమల్ల శ్రీనివాస్ పటేల్, ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బండారి రాజ్ కుమార్ పటేల్, డిసిపి శ్రీనివాస్ పటేల్ , గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ (యూఎస్ఏ )కరీంనగర్ ప్రతినిధి జక్కుల చంద్ర ప్రకాష్ పటేల్, రాష్ట్ర మున్నూరు కాపు సంఘం యువత ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్ పటేల్,తదితరులు విజేతలకు ట్రోఫీలు, బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఇలాంటి క్రీడాపోటీల నిర్వహణ యువతలో ఐకమత్యం, క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తుంది న్నారు .క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు, మానసిక వికాసానికి కూడా దోహదపడతాయిఅని తెలిపారు.

కార్యక్రమంలో కరీంనగర్ మున్నూరు కాపు వసతి గృహ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్గొండ రవీందర్ పటేల్, మాజీ కార్పొరేటర్ ఏవి రమణ పటేల్, తూల బాలయ్య పటేల్, ప్రముఖ యాంకర్ , యూట్యూబర్ అంజి మామ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ యువత క్రీడలలో చురుకుగా పాల్గొనాలని, ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ టోర్నమెంట్ విజయవంతంగా పూర్తి చేయడంలో తమ సహకారం అందించిన ప్రతి ఒక్కరికి మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు పటేల్ యూత్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, కరీంనగర్ మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేల్పుల శ్రీనివాస్ పటేల్, సూదుల వెంకటరమణ పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కామినేని మధుసూదన్ పటేల్, కోశాధికారి తోట రమణా పటేల్, ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణ పటేల్, రఘు పటేల్,

సహాయ కార్యదర్శిలు, రాచమల్ల సుగుణాకర్ పటేల్, పోకల మధు పటేల్, హరికృష్ణ పటేల్, చల్ల కృష్ణ పటేల్, జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వంగల రమేష్ పటేల్ చందు పటేల్ , మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జాడి వెంకట్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటేల్ యూత్ ఫోర్స్ పూరెల్ల అఖిల్ పటేల్,సాయి చరణ్ పటేల్ తోట,పూరెల్ల నిఖిల్ పటేల్ గాజుల శ్రీనివాస్ పటేల్, దాసరి నరేష్ పటేల్, తో పాటు తెలంగాణతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ యూఎస్ఏ ఆధ్వర్యంలో పటేల్ క్రికెట్ లీగ్ పోటీల కు బహుమతుల ప్రదానం

గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ యూఎస్ఏ అధ్యక్షులు పెద్ది వెంకట్ పటేల్ ,కోఆర్డినేటర్ తోట సత్యం పటేల్ , కరీంనగర్ ప్రతినిధి చంద్రప్రకాష్ పటేల్ ఆధ్వర్యంలో పటేల్ క్రికెట్ లీగ్ పోటీలు విజయవంతంగా నిర్వహించబడాయి. క్రీడాకారుల ప్రోత్సాహానికి యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు బహుమతులు ప్రధానం చేశారు.

ఈ సందర్భంగా గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ అధ్యక్షులు పెద్ది వెంకట్ మాట్లాడుతూ, క్రీడలు మానసిక శారీరక ఆరోగ్యానికి ఎంతగానో తోడ్పడతాయని, క్రీడల ద్వారా స్నేహభావం , కలిసికట్టుగా ముందుకు సాగే ధోరణి ఏర్పడుతుందని చెప్పారు. గ్లోబల్ మునుర్కాపు అసోసియేషన్ యూఎస్ఏ కోఆర్డినేటర్ తోట సత్యం, కరీంనగర్ ప్రతినిధి చంద్రప్రకాష్ పటేల్ యువతకు క్రీడల ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, ఇలాంటి కార్యక్రమాలను మరింత ప్రోత్సహించాలని కోరారు.అనేక మంది క్రీడాకారులు, ప్రేక్షకులు ఈ వేడుకలో పాల్గొని దీన్ని విజయవంతం చేశారు. ఈ బహుమతుల కార్యక్రమం యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

పటేల్ క్రికెట్ లీగ్ సీజన్ 2కు మిల్లెట్స్ తో భోజనం అందించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కరీంనగర్ డీసీపీ శ్రీనివాస్ సహాయం అందించారు. మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం మరియు పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ నేతృత్వంలో పటేల్ క్రికెట్ లీగ్ సీజన్ 2 పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ సందర్భంగా కరీంనగర్ డీసీపీ శ్రీనివాస్ మూడు రోజుల పాటు పోటీల్లో పాల్గొన్న యువకులకు మిల్లెట్స్ తో తయారైన భోజనాన్ని అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.డీసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ, మిల్లెట్స్ వల్ల ఆరోగ్యకరమైన జీవన విధానం సాధ్యమవుతుందని, యువత ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ ప్రయత్నానికి యువకులు ప్రోత్సాహం ఇవ్వడం చాలా సంతోషకరమని, ఇలాంటి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడం వారికి ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు.

పోటీల్లో పాల్గొన్న యువకులు మిల్లెట్స్ ఆహారాన్ని మెచ్చుకుంటూ, డీసీపీ శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమం క్రికెట్ పోటీలను మాత్రమే కాకుండా, ఆరోగ్యంపై దృష్టి సారించే ఒక మంచి కార్యక్రమం గా నిలిచింది.

## డి బి ఎల్ మట్టి టిప్పర్లను నిలుపుదల చేయాలి

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్**



హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 12(అక్షరం న్యూస్):

శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని కొత్తకొండలో మూడు రోజులపాటు జరిగే జాతర నేపథ్యంలో ఈ ప్రాంతంలో నుండి మట్టి రవాణా చేస్తున్న డిబిఎల్ కంపెనీకి చెందిన మట్టి టిప్పర్లను అధికారులు నిలుపుదల చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. కొత్తకొండ జాతరకు వచ్చే ప్రధాన రహదారుల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, అతి వేగంగా వెళ్లే మట్టి టిప్పర్లతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. మట్టిని రవాణా చేస్తున్న టిప్పర్లపై అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. వీరన్న బ్రహ్మోత్సవాల సందర్భంగా మట్టి టిప్పర్లను జాతరకు వచ్చే ప్రధాన రహదారులపై అనుమతించకూడదని అధికారులకు విజ్ఞప్తి చేశారు. మట్టి టిప్పర్లను కట్టడి చేసి భక్తులకు ఆటంకం కలగకుండా చూడాలని అధికారులను కోరారు.

## చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -13(అక్షరం న్యూస్ )

సంక్రాంతి పండుగ సందర్భంగా నిషేధిత చైనా మాంజాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ వ్యాపారు లను హెచ్చరించారు

ఆదివారం మండల కేం ద్రంలోని పలు దుకాణాలను తనిఖీ చేశారు. నైలాన్, సింథటిక్ దారాల తో తయారు చేసిన చైనా మాంజాలతో ప ర్యావరణానికి విపత్తుగా మారడంతో పాటు ప్రమాదాలు జరిగే అవకా శం ఉందని వివ రించారు. ఎవరికీ హానీ కల గని సాధారణ దారంతో గాలిపటాలను ఎగుర వేసుకో వాలని సూచించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని, చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ ఆనందోత్సాహాలతో గాలిపటాలను ఎగరవేస్తూ సంబరంగా సంక్రాంతి పండగను జరుపుకుంటారు. కానీ పర్యావరణానికి, హానికరమైన నిషేధిత ప్లాస్టిక్, చైనా మాంజాల వాడకం వలన ప్రతి ఏటా అనేక మూగ జీవులు, వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారు. కావున మాంజాల వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు.

మనం ఎగురవేసే గాలిపటాల మాంజాలు కరెంటు తీగలకు చుట్టుకొని షాక్ సర్క్యూట్ అవ్వడం, అమాయక పక్షులకు చుట్టుకొని వాటి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్/చైనా మాంజాల వలన ద్విచక్ర వాహనదారులు ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు అనేకం గతంలో ఉన్నాయని గుర్తు చేశారు. కావున ప్రజలు దీనిని చిన్న విషయంగా భావించి నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మనం ఆనందంతో జరుపుకునే పండగ పర్యావరణానికి హానికరం కాకూడదు అన్నారు

## సామినేని రామప్పరావు ఇంటికి హాజరైన తుమ్మల యుగంధర్..



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ, జనవరి 12 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన సామినేని రామప్పారావు ఇంటికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తుమ్మల యుగేందర్ హాజరయ్యారు ఆదివారం రామప్పారావు ఇంటి వద్ద ఉప్పలమ్మ వేడుక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యుగంధర్ హాజరై ఎక్కడున్నా నాయకులను పలకరించారు అదేవిధంగా స్వర్గీయ జక్కంపూడి కృష్ణమూర్తి తనయుడు జక్కంపూడి కిషోర్తో కొద్దిసేపు మాట్లాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము, తూము వెంకటనారాయణ, దీవెల కృష్ణయ్య, అనుమోలు బుద్ధిసాగర్, గణేశుల రవి, పొట్రు శరత్ బాబు, పైడిపల్లి రవి, తుమ్మలపల్లి రమేష్, కాపా సుధాకర్, బేగ్ నాగులుమీరా, తదితరులు ఉన్నారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ పుట్టిన వేడుకలు ఘనంగా నిర్వహణ



మద్నూర్ /జనవరి 12 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ పుట్టిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పరమేష్ పటేల్ పుట్టిన రోజున రక్తదానం చేసి ఆదర్శంగా నిలువడం జరిగింది. రక్తదానం ఒక జీవాన్ని కాపాడానికి ఉపయోగంలోకి రావడం జరుగుతుందని తెలిపారు. రక్తదానం మహాదానం అనే సామెతకు అనుసరంగా రక్తాన్ని డొనేట్ చేయడం జరిగింది. తన స్వంత గ్రామంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ పుట్టిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. పలువురు ఫోన్ ద్వారా పుట్టిన వేడుకలు తెలిపారు. జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు పరమేష్ పటేల్ కు చరవాణి (ఫోన్ ) ద్వారా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మొఘ గ్రామంలో పరమేష్ పటేల్ పుట్టిన వేడుకలు ఒక పండుగ వాతావరణం లాగా తలపించాయి . యువ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పరమేష్ పటేల్ ఉమ్మడి మండలాల అన్ని వర్గాల వారితో స్నేహ పూరిత భావం తో కలిసి మెలిసి ఉండే స్వభావం కలిగే వ్యక్తిత్వం కలిగిన నాయకుడు. పుట్టిన వేడుకలకు వచ్చిన వారందరిని పరమేష్ పటేల్ ప్రత్యక ధన్యవాదములు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ ఏ మాత్రం తగ్గలేదు : పట్లోళ్ల కార్తిక్ రెడ్డి



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 11 / అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ లో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మార్కండేయ నగర్ బిఆర్ఎస్ పార్టీ యువకులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి శబరిమల అయ్యప్ప స్వామి ప్రసాదాన్ని కార్తీక్ రెడ్డికి యువకులు అందజేశారు. ఈ సందర్బంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ ఏ మాత్రం తగ్గలేదని అన్నారు. పార్టీలో కష్టపడి పని చేసే వారిని పార్టీ అధిష్టానం తప్పకుండా గుర్తుంచుకుంటుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతంలో ప్రతి నాయకుడు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్కు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు అందరం కలిసికట్టుగా పని చేద్దామని సూచించారు. ఈ కార్యక్రమం లో మైలార్ దేవ్ పల్లి బి ఆర్ ఎస్ పార్ట్ యూత్ అధ్యక్షులు రఘు యాదవ్, రాము యాదవ్, భాస్కర్ నేత, మల్లేష్ నేత , గంజి ధనుంజయ్, అరుణ్ రెడ్డి , శివ కుమార్ , విజయ్ యాదవ్, శశిరాజ్ యాదవ్, భరత్ కుమార్, పున్న నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ లో ఘనంగా పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు..



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ, జనవరి 12 (అక్షరంన్యూస్)

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధానకార్యదర్శి, వయనాడ్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి ప్రియాంక గాంధీ వాద్రా జన్మదిన వేడుకలు సత్తుపల్లి శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. తల్లాడ పట్టణంలో ఆమె జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించి పంచుకున్నారు . ప్రియాంక గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి,మాజీ జెడ్పిటిసి మాకర ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కటిక కిరణ్ కుమార్,

కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పొట్టేటి జనార్దన్ రెడ్డి, బొడ్డు వెంకటేశ్వరరావు,ఎస్ కె. జమాల్,పెద్దలు, శ్రీను,యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విలేకర్ శ్రీనివాస్ ను పరామర్శించిన మారెళ్ళ మల్లికార్జునరావు, నాయకులు..



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ, జనవరి 12 (అక్షరంన్యూస్)

అనారోగ్యానికి గురై స్వగృహానికి చేరుకున్న జర్నలిస్ట్ ఇస్నపల్లి శ్రీనివాస్ రావుని కాంగ్రెస్ పార్టీ నాయకులు, అన్నారుగూడెం గ్రామ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటూ విధులను నిర్వహించాలని సూచించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని తామంతా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ నాయకులు యల్లంకి వెంకటేశ్వరరావు, గుమ్మ వలరాజు, తల్లాడ వ్యాపారి ఫణి కుమార్, కాటయ్య, కృష్ణయ్య ఉన్నారు.

# మహిళలు అన్నీ రంగాలలో మరింత అభివృద్ధి చెందాలి...


**4వ, వార్డ్ లో అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు.**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 12/ అక్షరం న్యూస్ : మహిళలు అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చెందాలని డాక్టర్ దుర్గ భవాని, డాక్టర్ పి అనూష, డాక్టర్ ఎం సింధుజ అన్నారు. బండారు తులసి స్మారక సంక్రాంతి ముగ్గుల పోటీల సందర్భంగా బహుమతి ప్రధానోత్సవ సభలో వారు మాట్లాడుతూ దేశంలో మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించినప్పుడే దేశము అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రపంచంలోనే తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ఎంతో విలువందని పేరు ఉందని అన్నారు. ముగ్గుల పోటీల సందర్భంగా మహిళలు అందరూ ఎంతో పోటీపడి ముగ్గులు వేశారని కార్యక్రమంలో పాల్గొని ముగ్గులు వేసిన వారందరికీ విజేతలకు వారు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్ లేడీ ఎం సీతారత్నం, లైన్స్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్ రామలింగేశ్వర రావు, ముగ్గుల పోటీలకు జడ్జిలుగా కే లక్ష్మి, అపర్ణ, పి సునీత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో బండారు శరత్ బాబు, గడ్డం స్వామి, ఐద్వా నాయకులు డి లక్ష్మీ, ఎన్ లీలావతి, జి నాగలక్ష్మి వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు బండారు సరస్వతి జీ పద్మావతి సిహెచ్ విశాలాక్షి సిహెచ్ మంజుల, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మొదటి బహుమతి డి అక్షయ రెండవ బహుమతి కే దుర్గా మూడవ బహుమతి పి తేజస్విని గెలుచుకున్నారు. పోటీల్లో పాల్గొని ముగ్గులు వేసిన పదిమందికి కన్సోలేషన్ బహుమతులు పోటీలో పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ డి ఫిరోజ్, జీనుగు నాగేందర్ రావు, రవి, రషీద్, పీవీ వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు,భోగి, సంక్రాంతిశుభాకాంక్షలు

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



జనగామ జిల్లా / రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) జనవరి 12:

తెలుగు ప్రజలు అత్యంత సంప్రదాయ బద్ధంగా ఆనందోత్సహాలతో భోగి, సంక్రాంతి పండుగలను జరుపుకోవాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆకాంక్షించారు. భోగ బాగ్యాల భోగి పండుగ.. సంబరాలు పంచె సంక్రాంతి పండుగ.. రైతులకు ఇష్టమైన కనుమ పండుగలను ప్రజలు సంస్కృతి, సంప్రదాయాల నడుమ వైభవంగా జరుపుకోవాలని, ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలని అన్నారు. పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపే కొత్త కాంతులు ఇంటింటా వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సూర్యుడి కొత్త ప్రయాణం కొత్త మార్పుకు నాంది పలకాలని, నియోజకవర్గమంతటా సంక్షేమంతో పాటు అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పాలనలో స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలు సంతోషంగా పండుగ సంబురాలు జరుపుకోవాలని అన్నారు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసే నాలుగు సంక్షేమ పథకాల అమలుకు సంక్రాంతి పండుగ నాంది పలుకుతోందని అన్నారు. రాష్ట్రంలోని దాదాపు కోటి మంది రైతులు, నిరుపేదలు, వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఈ పండుగ కొత్త వెలుగులు నింపుతుందని అన్నారు

## భారత కీర్తిని ప్రపంచానికి తెలియజేసిన యువస్ఫూర్తి వివేకనంద



చొప్పదండి /కరీంనగర్,జనవరి 12 (అక్షరం న్యూస్ )

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చొప్పదండి నగర శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రపంచ మహాసభలో వివేకానందుడు చేసిన ప్రససంగం చరిత్రలో నిలిచిపోయిందని, ఆయన ప్రసంగంతో విశ్వమంతా భారత కీర్తి వ్యాప్తి చెందినదని, అప్పటి నుండి ఇప్పటివరకు యావత్ జాతి గర్వంగా తలెత్తుకునేలా చేసిన ఘనత వివేకనందకు దక్కిందని ఏబీవీపీ స్టూడెంట్ ఫర్ సేవా రాష్ట్ర కో- కన్వీనర్ సందనవేణి ఓమేష్ అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకొని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చొప్పదండి నగర శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సందనవేణి ఓమేష్ మాట్లాడుతూ, 19వ శతాబ్దపు భారతీయ తత్వవేత్త, ఆధ్యాత్మిక నాయకుడు, గొప్ప ఆలోచనాపరుడు, వక్త, కవి, యువతకు మార్గనిర్దేశకుడని కొనియాడారు. ప్రపంచ పునరుత్పాదకతకు యువతను చోదకశక్తిగా ఆయన భావించారని తెలిపారు.. యువతలో నిక్షిప్తమై ఉన్న నిగూఢమైన శక్తిని ఉదాత్తమైన ఆదర్శాల వైపు మళ్లించడం ద్వారా సమాజంలో గొప్ప పరివర్తన తీసుకురావచ్చని నమ్మిన దేశభక్తుడని వివరించారు. వ్యక్తిత్వ నిర్మాణం, నైతిక సమగ్రత, బలమైన ఆత్మవిశ్వాసం వంటివి యువత అభివృద్ధికి అవసరమనే విషయాన్ని బలంగా ప్రచారం చేసిన దార్శనికుడన్నారు. ఆధునిక విద్య, ఆధ్యాత్మిక జ్ఞానాల చక్కటి సమ్మేళనాన్ని పెంపొందించుకోవాలని యువతను ప్రోత్సహించారని అభిప్రాయపడ్డారు. విద్యావ్యవస్థ జ్ఞానాన్ని అందించడంతోపాటూ సామాజిక బాధ్యతనూ, స్వావలంబననూ పెంపొందించాలని వాదించిన ధీశాలిగా అభివర్ణించారు. వివేకానందను ఆదర్శంగా తీసుకొని దేశంకోసం పని చేయాలని సందనవేణి ఓమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్. ఎఫ్. డీ కన్వీనర్కన్వీనర్ మునగంటి రాజు, టౌన్ ఎస్.ఎఫ్.డీ కన్వీనర్ మునిగంటి వెంకటేష్ , టౌన్ వైస్ ప్రసిడెంట్ పిట్టల శ్రీను,మణికంఠ, శేఖర్,కైఫ్, సాయి, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 12/అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఆదివారం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వ ర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడు కలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్ర మంలో బహుజన సమాజ్ పార్టీపట్టణ క మిటీఅధ్యక్షుడు మార్ల సాయిబాబు మా తృశ్రీ కంప్యూటర్ ఇనిస్ట్యూట్ డైరెక్టర్ సా యిలు వివేకానంద యూత్ సభ్యులు లిం గమయ్య సాయికుమార్ చిన్న సాయికు మార్ పోచయ్య తదితరులు పాల్గొన్నారు

## భద్రాచలం మహిళా కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు...



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 12 /అక్షరం న్యూస్ : సంక్రాంతి సందర్భంగా మహిళా కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ మరియు అధ్యక్షురాలు వసంత రాజేశ్వరి ఆధ్వర్యంలో ముగ్గులు పోటీ కార్యక్రమం భద్రాచలం స్థానిక ఆదర్శనగర్ కాలనీలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు అధిక సంఖ్యలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ , భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరేళ్ళ నరేష్ మాట్లాడుతూ. మహిళలు అన్ని రంగాల్లో కూడా ముందుండాలని, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ముగ్గుల పోటీలకు జడ్జిలుగా వ్యవహరించిన డాక్టర్ బుడగం మంజుల , పృథ్వి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మొదటి బహుమతి మిక్సీ రెండో బహుమతి రైస్ కుక్కర్ కాపర్ బిందెను పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా బహుమానాలుగా ముఖ్య అతిథులు బుడగం శ్రీనివాస్, సరెళ్ళ నరేష్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాగం సుధాకర్, రాస మల్ల రాము, పట్టణ మహిళా కాంగ్రెస్ నాయకులు కట్ట కళ్యాణి, తుమ్మల రాణి, ఒంగోలు దేవకి, బొంత రమణ, రూప,గౌరీ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండలం శాఖ నుంచి జిల్లా కౌన్సిల్ నెంబర్ ల ఎన్నిక



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 12 /అక్షరం న్యూస్ : భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండలం శాఖ నుంచి నూతనముగా ఎన్నికైన జిల్లా కౌన్సిలర్ గా నిడదవోలు నాగబాబు. మండల అధ్యక్షులు గా ముత్యాల శ్రీనివాస్ రాష్ట్ర ఎన్నికల అధికారి యాడల లక్ష్మీనారాయణ. సిఫారసు మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది..... నియమితులైన జిల్లా కౌన్సిల్ నెంబర్. నిడదవోలు నాగబాబు. మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్. మాట్లాడుతూ మాకు సహకరించిన మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్ రావు. రాష్ట్ర 1కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మారావు. జిల్లా ఉపాధ్యక్షు పసుమర్తి సతీష్. సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు. యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్. ఓబీసీ మార్చ నియోజకవర్గ కన్వీనర్ దేవరపల్లి వెంకటేశ్వరలు యువ మోర్చా జిల్లా కార్యదర్శి అన్నం హరీష్. యువ మోర్చా మండల అధ్యక్షులు అన్నం సాయి లక్ష్మణ్. ఇజ్జడ గిరీష్ . దినేష్ భద్రాచలం మండల కమిటీ సభ్యులు అందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాం..

## సోమవారం నాడు పండుగ సందర్భంగా ఐటీడీఏ లోని గిరిజన దర్బార్ రద్దు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 12/ అక్షరం న్యూస్ : సోమవారం నాడు భోగి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు అయినందున ఐటీడీఏ లోని గిరిజన దర్బార్ రద్దు చేసినట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకట నలో తెలిపారు. భోగి పండుగ సెలవు కాబట్టి ఐటీడీఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండని కారణంగా ఆదివాసి గిరిజన ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి ఐటీడీఏ కార్యాలయం కు రావద్దని ఆయన తెలిపారు.

## "ఖబర్దార్" కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా..! దాడులకు పాల్పడితే.. ప్రతి దాడులకు దిగుతాం

**భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడులను ఖండించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్**




రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జనవరి 12 (అక్షరం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం పై కొంతమంది కాంగ్రెస్ పార్టీ గుండాలు చేసిన దాడులను రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవనంలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర కలిగిన ఒక జాతీయ పార్టీ తెలంగాణ కాంగ్రెస్ విద్యార్థి విభాగం చేయాల్సిన పని ఇదేనా అని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీల ఆఫీస్ లు పగలగొట్టడం, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తల పైన కాంగ్రెస్ విద్యార్థి నాయకులు కర్రలతో దాడి చేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాదాద్రి భువనగిరి బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం పై కొంతమంది కాంగ్రెస్ పార్టీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే కాంగ్రెస్ నేతలు భౌతిక దాడులకు దిగబడుతున్నారని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరే హోం శాఖ ఉన్నా కూడా కొంతమంది కాంగ్రెస్ గుండాలు రెచ్చిపోయి ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతాలు పూర్తిగా అదుపుతప్పయని మీరు ఇచ్చిన హామీల పైన ప్రధాన ప్రతిపక్షమైన భారత రాష్ట్ర సమితి నాయకులు ఎప్పటికప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీని రాజకీయంగా ఎదుర్కోనలేకనే కాంగ్రెస్ ఇలాంటి హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులతో గులాబీ సైనికులను భయపెట్టలేరని ఇలాంటి చర్యలు పిరికిపంద చర్యలని వెంటనే బిఆర్ఎస్ కార్యాలయం పై దాడి చేసిన గుండాలపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. లేకుంటే దాడులకు ప్రతి దాడులు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, ముగ్దాం అనిల్ గౌడ్, కొడం వెంకటేష్, సామల శ్రీకాంత్, అరవింద్, అజయ్ గౌడ్, చంద్రం యాదవ్, కమలాకర్, నవీన్, సాయి, రోహిత్, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద 162వ జయంతి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 12/ అక్షరం న్యూస్ : రామకృష్ణ సేవా సమితి అధ్యక్షురాలు శ్రీమతి దమయంతి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకొని స్థానిక రామకృష్ణ మఠం ఆవరణలో వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు మాట్లాడుతూ భారత దేశ ఔన్నత్యాన్ని, సర్వమత సమ్మేళనాన్ని దశ దిశలా వ్యాపింప చేసిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని, అతని అడుగుజాడల్లో నేటి యువత నడవాలని వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలుపుతూ... యువకులకు యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సెక్రెటరీ మరియు జాయింట్ సెక్రెటరీ బస్వోజు వెంకటేశ్వర్లు, గగ్గూరి బాలకృష్ణ మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తులు స్వామి వివేకానంద ఒకరిని నేటి యువత అతను ఆదర్శ ప్రాయుడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్ కాంతారావు గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, పార్థసారధి, సుబ్బరాజు రాంబాబు రామరాజు తదితరులతో పాటు మారుతి నర్సింగ్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ముక్కోటి విజయవంతంలో జర్నలిస్టు పాత్ర కీలకం

**రామాలయం ఈ ఓ రమాదేవి**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 12/ అక్షరం న్యూస్ : శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగిన ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలు విజయవంతం అయ్యేందుకు జర్నలిస్టు విస్తృత ప్రచారం కల్పించి కీలక పాత్ర వహించారని, అధ్యయనోత్సవాలలో ప్రధాన మైన తెప్పోత్సవం, వైకుంఠ ద్వార దర్శనం వీక్షించడానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చారని రామాలయం ఈ ఓ రమాదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలోని చిత్రకూట మండపంలో భద్రాచలం జర్నలిస్టుకు వేదాశీర్వచనం ఇచ్చి ప్రసాదం అందజేశారు. అనంతరం జర్నలిస్టు ఆధ్వర్యంలో ఈ ఓ రమాదేవిని శాలువతో సత్కరించారు.

